జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 12 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏడ్వర్టైజ్‌మెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528


## సూపర్ సిక్స్‌లో మరో హామీకి

# గ్రీన్ సిగ్నల్



- నేడు తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేయాలని నిర్ణయం
- 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.8,745 కోట్లు జమ
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లి వందనం
- ఈ ఏడాది ఒకటో తరగతి, ఇంటర్‌లో చేరిన వారికీ తల్లికి వందనం అమలు

హైదరాబాద్

సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీని అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వానికి ఏడాదైన సందర్భంగా గురువారం తల్లికి వందనం పథకం నిధులు విడుదల చేయాలని నిర్ణయించారు. 67.27 లక్షల మంది తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం రూ.8,745 కోట్లు జమ చేయనుంది. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ తల్లి వందనం ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది ఒకటో తరగతి, ఇంటర్‌లో చేరిన వారికీ తల్లికి వందనం అమలు చేయనున్నారు. అడ్మిషన్ల పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే నిధులు జమ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈమేరకు విధి విధానాలు ఖరారు చేస్తూ ఇవాళ జీవో విడుదల చేయనుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్, మెగా - మిగతా3లో



## ఇలాంటి ప్రధానిని

# చూడలేదు

- మోదీ సర్కార్‌పై ఖర్గే ఆరోపణలు
- కాంగ్రెస్‌ను విడగొట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేసింది
- 11 ఏళ్ల మోదీ పాలనలో 33 తప్పులు చేశారు
- దేశ యువతను తప్పుదోవ పట్టించి మోసం చేశారు
- యువత, పేదలను మోసం చేసి ఓట్లను అర్జించే ప్రధానిని ఎన్నడూ చూడలేదు.

## పోలవరం, బనకచర్లతో

# రాయలసీమ అభివృద్ధి



- మంత్రి నిమ్మల రామానాయుడు
- పోలవరం, బనకచర్లను ఏపీ ప్రభుత్వం రూ.80 వేల కోట్లతో నిర్మించనుంది
- రాష్ట్రాన్ని వైసీపీ ఐదేళ్లు పాలించి.. ఖాళీ చిల్లుకుండ ఇస్తే, చంద్రబాబు ఆ చిల్లు పూడ్చి నింపే ప్రయత్నం చేస్తున్నారు

కర్నూలు

పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులు పూర్తి అయితే రాయలసీమ పచ్చగా మారుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ఓర్వలేక వైసీపీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. పోలవరం, బనకచర్లను ఏపీ ప్రభుత్వం రూ.80 వేల కోట్లతో నిర్మించనుందని వెల్లడించారు. రాష్ట్రాన్ని వైసీపీ ఐదేళ్లు పాలించి.. ఖాళీ చిల్లుకుండ ఇస్తే, చంద్రబాబు ఆ చిల్లు పూడ్చి - మిగతా3లో



## పాకిస్థాన్‌ను లాడెన్ సేఫ్ అని

# ఎందుకు అనుకున్నాడు

- భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ ప్రశ్నించారు.
- ప్రపంచం ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను
- అది కేవలం భారత్-పాక్ సమస్యే కాదు
- ఉగ్రవాదం గురించే అదంతా
- అదే టెర్రరిజం మిమ్మల్ని వెంటాడుతూ వస్తుంది"

## మోదీ ఇచ్చారు..

# చంద్రబాబు ఎగ్గొట్టారు

- రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నా పట్టించుకునే స్థితిలో కూటమి ప్రభుత్వం లేదు
- చంద్రబాబు సీఎం కావడం రైతుల పాలిట శాపం
- రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు
- మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన పరిస్థితి.
- మా హయాంలో రైతు రాజ్యం నడిచింది
- కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు.



ప్రకాశం:

రాష్ట్రంలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నా పట్టించుకునే స్థితిలో కూటమి ప్రభుత్వం లేదని, చంద్రబాబు సీఎం కావడం రైతుల పాలిట శాపమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పొదిలి పొగాకు బోర్డును సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇవాళ రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రకాశం జిల్లాలో(పరుచూరు, కొండెపి) - మిగతా3లో



## కొత్త టోల్ విధానం..


## ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్



## విద్యార్థుల సమస్యలపై రాహుల్ ఆవేదన.. ప్రధాని మోదీకి లేఖ

## దేశంలో 7,121కి పెరిగిన

# క్రియాశీల కేసులు



- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదు
- దేశంలో మరోసారి కరోనా వైరస్ కలకలం

## గత పాలన గాడి

# తప్పింది, సరిదిద్దుతున్నాం

- ఏడాది పాలనపై మంత్రి నాదెండ్ల మనోహర్
- గత ఐదేళ్ల అరాచక పాలనతో గాడితప్పిన వ్యవస్థను సరిచేయడానికి సమయం పట్టింది
- దాదాపు 10 లక్షల కోట్ల అప్పులతో ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని నిలబెడుతున్నాం
- పెన్షన్లకు ఏటా 37 వేల కోట్లు, నెలనెలా ఒకటో తేదీనే జీతాలు అందిస్తున్నాం
- ధాన్యం కొనుగోలులో రైతులకు 24 గంటల్లోనే చెల్లింపులు, పారదర్శకతకు పెద్దపీట
- కూటమిలో జనసేన పార్టీకి ఎక్కువ బాధ్యత, పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ముందుకెళ్తాం
- కేంద్రం నుంచి రాష్ట్రానికి అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందుతోందంటున్న నాదెండ్ల



## ఫ్యాన్ పార్టీకి

# ఊపిరి

## వైసీపీలో జాయినింగ్స్‌కు గ్రీన్ సిగ్నల్



గుంటూరు

వైసీపీలో రాజీనామాలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికే వెళ్లాల్సిన నేతలు వెళ్లిపోయారు. రాజ్యసభ సభ్యులు నలుగురు వెళ్లిపోగా, శాసనమండలి సభ్యులు మాత్రం ఆరుగురు వరకూ వెళ్లిపోయారు. శాసనసభకు ఎన్నికయిన పదకొండు మందిలోనూ, లోక్ సభకు ఎన్నికైన ముగ్గురిలోనూ ఏ ఒక్కరూ పార్టీని వీడలేదు. వీరంతా పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు. ఏదైనా రాజీనామాలు ఉంటే మొదటి ఏడాదిలోనే ఉంటాయి. ఇక ఏడాది సమయం పూర్తి కావడంతో పాటు వైసీపీ కి కొంత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్న సంకేతాలు కనిపిస్తుండటంతో ఇక రాజీనామాలు దాదాపు ఆగినట్లే అనుకోవాలి. ఒకరకంగా చూసుకుంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీడీపీ నుంచి రాజీనామాలు లేవు. అయితే తాజాగా రాజంపేట టీడీపీ నేత సుగవాసి సుబ్రహ్మణ్యం రాజీనామా చేయడంతో ఒకింత ఆ పార్టీకి షాక్ తగిలినట్లయింది. అధికార పార్టీకి ఏడాదిలోనే రాజీనామాలు మొదలవ్వడం, వైసీపీకి రాజీనామాలు ఆగిపోవడంతో ఒకింత ఫ్యాన్ పార్టీ అధినేత ఊపిరి పీల్చుకున్నారు. కూటమిలో మూడు పార్టీల నేతల - మిగతా3లో

# పాకిస్థాన్‌ను లాడెన్ సేఫ్ అని ఎందుకు అనుకున్నాడు



**ఇంటర్నెట్‌డెస్క్:** పాకిస్థాన్‌ను ఒసామా బిన్ లాడెన్ వంటి వారు సురక్షితమైన దేశంగా ఎందుకు భావించారని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రశ్నించారు. ఐరోపాలోని బ్రస్సెల్స్‌లో ఆయన యూరాక్టివ్ అనే వెబ్‌సైట్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ.. పశ్చిమ దేశాల మీడియా తీరును తప్పుపట్టారు. ఆపరేషన్ సిందూర్‌ను భారత్-పాక్ సమస్యగా చూపించే యత్నం చేసిందన్నారు. పలు అంశాలను ఆయన చర్చించారు.

**ఉగ్రవాదం విషయంలో..**

"మీకు కొన్ని విషయాలు మళ్లీ గుర్తుకు తెస్తున్నాను. ఒసామా బిన్ లాడెన్ అనే ఓ మనిషి ఉండేవాడు. అతడు ఏళ్ల తరబడి పాకిస్థాన్‌లోని సైనిక నగరంలో ఎలా ఉండగలిగాడు. ప్రపంచం ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను. అది కేవలం భారత్-పాక్ సమస్యే కాదు. ఉగ్రవాదం గురించే అదంతా. అదే టెర్రరిజం మిమ్మల్ని వెంటాడుతూ వస్తుంది"

**రష్యాపై ఆంక్షల విషయంలో..**

"మేము విభేదాలను యుద్ధాలు పరిష్కరిస్తాయని విశ్వసించము. రణరంగం నుంచి పరిష్కారం లభిస్తుందని భావించం. అలాగని ఏం చేయాలో చెప్పడం కూడా మా పనికాదు. కానీ, పరిష్కారంలో భాగం అవుతాము. ప్రతి దేశం తటస్థంగా తమ అనుభవాలు, చరిత్ర, ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలి. భారత్ ఏర్పడిన సమయంలోనే పాక్ ఆక్రమణదారులను పంపడంతో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మొదలయ్యాయి. దానికి పూర్తిగా మద్దతు ఇచ్చినవి పశ్చిమ దేశాలే. వాటిల్లో ఇప్పుడు చాలా దేశాలు అంతర్జాతీయ సూత్రాల గురించి గొప్పగా చర్చిద్దామంటున్నాయి. నేను ఒక్కటే చెప్పదలుచుకొన్నా.. మీ గతాన్ని గుర్తుకు తెచ్చుకోండి అని అడగడానికి సరైన కారణం ఉందనుకొంటున్నా"

**పశ్చిమ దేశాల్లో మారుతున్న భౌగోళిక రాజకీయాలపై..**

"స్వప్రయోజనాలపై ఐరోపా సొంత సామర్థ్యం, ప్రపంచ వ్యాప్త సంబంధాలు ఆధారంగా మరిన్ని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకప్పుడు మాటలకే పరిమితమైన వ్యూహాత్మక భాగస్వామ్యం వంటివి ఇప్పుడు ఐరోపాలో ఆచరణలోకి వచ్చినట్లు విన్నాను. బహుళ పక్ష ప్రపంచంలో మా సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ఇక్కడికి వచ్చాను"

**ట్రంప్, అమెరికాతో సంబంధాలపై**

"మా దేశ ప్రయోజనాలను కాపాడే ప్రతి సంబంధాన్ని మేము ముందుకు తీసుకెళతాము. ఇక అమెరికా అత్యంత ముఖ్యమైన దేశం. అదేదో 'ఎక్స్' అనే వ్యక్తి వలనో లేదా 'వై' అనే ప్రెసిడెంట్ వలనో కాదు"

**చైనా కంటే మెరుగైన భాగస్వాములం..**

"పంపిణీ వ్యవస్థల్లో రిస్క్‌ను తగ్గించుకోవడానికి భారత్‌ను ఎంచుకొన్న చాలా ఐరోపా కంపెనీల ప్రతినిధులను కలిశాను. చాలా కంపెనీలు తమ డేటా ఎక్కడ ఉంటోందన్నదానిపై అప్రమత్తంగా ఉంటున్నాయి. దానికి కేవలం సామర్థ్యం ఉన్న చోటే కాకుండా.. నమ్మకంగా, సురక్షితంగా ఉండే చోటే పెడుతున్నాయి. మీరు సౌకర్యవంతంగా ఉండలేని వ్యక్తుల చేతిలో డేటాను ఉంచాలనుకుంటారా..?" అని కోరారు.

# కొత్త టోల్ విధానం.. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్



కొత్త విధానం ప్రకారం... అత్యంత ముఖ్యమైన మార్పు ఏమిటంటే, ఇప్పుడు వాహనదారులు తాము ప్రయాణించిన దూరాన్ని బట్టి మాత్రమే టోల్ రుసుము చెల్లించాలి.కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశవ్యాప్తంగా కొత్త టోల్ విధానాన్ని అమలు చేయనుంది. దీని ద్వారా జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి భారీ ఉపశమనం లభించనుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ కొత్త టోల్ విధానం వచ్చే వారం లేదా పది రోజుల్లో అమలులోకి రావచ్చు. టోల్ వసూలుకు సంబంధించిన ప్రస్తుత వ్యవస్థను మరింత పారదర్శకంగా, సౌకర్యవంతంగా, సరసమైనదిగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం.కొత్త విధానం ప్రకారం? అత్యంత ముఖ్యమైన మార్పు ఏమిటంటే, ఇప్పుడు వాహనదారులు తాము ప్రయాణించిన దూరాన్ని బట్టి మాత్రమే టోల్ రుసుము చెల్లించాలి. అంటే, ఒక వాహనం కేవలం 10 కిలోమీటర్ల దూరం మాత్రమే ఎక్స్‌ప్రెస్‌వే లేదా జాతీయ రహదారిని ఉపయోగించినట్లయితే, దానికి అనుగుణంగానే టోల్ చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల తక్కువ దూరం ప్రయాణించే వారికి కూడా పూర్తి టోల్ స్లాబ్‌ను చెల్లించాల్సిన పరిస్థితి నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుతం ఒక టోల్ ప్లాజాను దాటితే, ఎంత దూరం ప్రయాణించినా నిర్దిష్ట రుసుము చెల్లించాల్సి వస్తుంది. కొత్త విధానంతో ఈ సమస్య పరిష్కారమవుతుంది.కొత్త వ్యవస్థలో ప్రతి టోల్ బూత్ వద్ద అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాలు వాహనాల నంబర్ ప్లేట్‌లను స్కాన్ చేస్తాయి. అదే సమయంలో, ఫాస్టాగ్ ద్వారా వాహనదారుల బ్యాంకు ఖాతా నుండి టోల్ మొత్తం ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది. ఈ సాంకేతికత ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్, ఫాస్టాగ్‌లను కలిపి పనిచేస్తుంది. దీనివల్ల టోల్ ప్లాజాల వద్ద ఏర్పడే పొడవైన క్యూలు, ట్రాఫిక్ జామ్‌ల నుండి విముక్తి లభిస్తుంది. అంతేకాకుండా, టోల్ దొంగతనం, మోసాలపై కూడా అడ్డుకట్ట పడుతుంది. ప్రయాణికులు టోల్ ప్లాజాల వద్ద ఆగి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదు, ఇది సమయాన్ని ఆదా చేస్తుంది.ఈ కొత్త టోల్ విధానం ప్రస్తుత వ్యవస్థతో పోలిస్తే మరింత పారదర్శకంగా, వినియోగదారునికి అనుకూలంగా ఉంటుంది. టోల్ మొత్తం నేరుగా వాహన యజమాని ఖాతా నుండి కట్ అవుతుంది. కాబట్టి నగదు లావాదేవీలు, వివాదాలకు అవకాశం ఉండదు. ప్రయాణికులు పదే పదే ఆగాల్సిన అవసరం ఉండదు. ప్రభుత్వం ఈ కొత్త చొరవ ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా, ట్రాఫిక్ జామ్‌లు, ఇంధన వృధా, సమయం వృధాను కూడా తగ్గిస్తుంది. కొత్త టోల్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా రహదారులపై ప్రయాణించడం గతంలో కంటే మరింత చౌకగా, వేగంగా, సౌకర్యవంతంగా ఉంటుందని ఆశిస్తున్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. ఎందుకంటే వస్తువుల రవాణా ఖర్చులు తగ్గే అవకాశం ఉంది.

# హనీమూన్ హత్య కేసు
# కట్టలు తెంచుకున్న కోపం.. చెంప పగిలింది



ఇష్టం లేని వివాహం చేశారని.. ప్రియుడితో కలిసి భర్త రాజా రఘువంశీ పక్కా స్కెచ్‌తో ప్రాణం తీసింది సోనమ్. ఒకవేళ కిరాయి హంతకుల చేతిలో గనుక మిస్ అయితే తానే అతన్ని లోయలోకి తోసేసి ప్రాణం తీసేద్దామని అనకుందట!. ఈ కేసులో సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం, అలాగే ట్రాన్సిట్ వారెంట్ మీద నలుగురు నిందితులను మంగళవారం రాత్రి మధ్యప్రదేశ్ పోలీసులు మేఘాలయాకు తరలించారు. అయితే.. ఆ టైంలో జరిగిన ఓ ఘటన ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇండోర్ దేవీ అహల్యా ఎయిర్‌పోర్ట్ నుంచి నిందితులను విమానంలో షిల్లాంగ్‌కు తరలించారు. ఆ సమయంలో ఓ పెద్దాయన బయట లగేజీతో ఎదురు చూస్తున్నాడు. ఏమైందో ఏమోగానీ.. వాళ్లు దగ్గరికి రాగానే హంతకుల్లో ఒకడి చెంప చెల్లుమనిపించాడు. నలుగురికి ముసుగులు వేసి ఉండడంతో ఎవరి చెంప పగిలిందనే దానిపై స్పష్టత కొరవడింది. అయితే అధికారులు ఆ పెద్దాయనను ఏమనకుండా.. నిందితులను వేగంగా లోపలికి తీసుకెళ్లారు. మధ్యప్రదేశ్ ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీకి సోనమ్‌కు మే 11వ తేదీన వివాహం జరిగింది. మే 20వ తేదీన ఆ జంట హనీమూన్ కోసం మేఘాలయా వెళ్లింది. మూడు రోజుల తర్వాత బస నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అయితే మేఘాలయా హనీమూన్ జంట మిస్సింగ్ కేసు తొలుత పెద్దగా వార్తల్లో నిలవలేదు. కానీ, ఎప్పుడైతే నవ వధువు సోనమ్ తన భర్తను ప్రియుడు, కిరాయి హంతకుల సాయంతో హత్య చేయించిందని తెలిసిందో .. దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. రాజ్‌సింగ్ కుష్వాహా ఆమె ప్రియుడు కాగా, ఆకాశ్‌రాజ్‌పుత్, విశాల్ సింగ్ చౌహాన, ఆనంద్‌లు సుపారీ హంతకులుగా ఈ హత్యలోభాగం అయ్యారు. నిందితులకు కఠిన శిక్ష పడాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

# దేశంలో 7,121కి పెరిగిన క్రియాశీల కేసులు

**న్యూ ఢిల్లీ :** దేశంలో మరోసారి కరోనా వైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఇక నిన్న ఒక్కరోజే 300కిపైగా కొత్త కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7 వేలు దాటింది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్‌గా తేలింది. కేరళలో అత్యధికంగా నిన్న ఒక్కరోజే 170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 114 కేసులు వెలుగు చూశాయి. కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 2,223 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్ (1,223), ఢిల్లీ (757), పశ్చిమ బెంగాల్ (747), మహారాష్ట్ర (615), కర్ణాటక (459), ఉత్తరప్రదేశ్ (229), తమిళనాడు (204), రాజస్థాన్ (138), హర్యాణా (125), ఆంధ్రప్రదేశ్ (72), మధ్యప్రదేశ్ (65), ఛత్తీస్‌గఢ్ (48), బీహార్ (47), ఒడిశా (41), సిక్కిం (33), పంజాబ్ (33), తెలంగాణ (11), జార్ఖండ్ (10), పుదుచ్చేరి (10), జమ్ము కశ్మీర్‌లో తొమ్మిది, అస్సాం, గోవా రాష్ట్రాల్లో ఆరు చొప్పున, ఛండీగఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మూడు చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో రెండు కేసులు, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో కేసు యాక్టివ్‌గా ఉంది.

## ఇలాంటి ప్రధానిని చూడలేదు..



**బెంగళూరు:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను విడగొట్టేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిందన్నారు. 11 ఏళ్ల మోదీ పాలనలో 33 తప్పులు చేశారని అన్నారు. దేశ యువతను తప్పుదోవ పట్టించి మోసం చేశారని ఆరోపించారు. కర్ణాటకలోని కలబురగి జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ ఎంపీల నివాసాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు నిర్వహించింది. దీనిపై ఎదురైన ప్రశ్నకు ఖర్గే స్పందించారు. "కాంగ్రెస్ పార్టీని విడగొట్టేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. మా ఎంపీపై ఆరోపణలు చేసి దాడులు చేయిస్తోంది. కానీ, హస్తం పార్టీలో ఎలాంటి చీలిక రాలేదు. మేమంతా ఐక్యంగా ఉన్నాం" అని ఖర్గే బదులిచ్చారు.

**ఇలాంటి ప్రధానిని చూడలేదు..**

"11 ఏళ్ల మోదీ పాలనలో ఎన్నో తప్పులు జరిగాయి. మరెన్నో అబద్ధాలతో దేశ యువతను మోసం చేశారు. ఇన్నేళ్లలో ఆయన ప్రభుత్వం 33 తప్పులు చేసింది. నా రాజకీయ జీవితంలో అబద్ధాలు చెప్పి, యువత, పేదలను మోసం చేసి ఓట్లను అర్జించే ప్రధానిని ఎన్నడూ చూడలేదు. ఇప్పుడు మోదీని చూస్తున్నా. ఆయనకు ప్రజల గురించి ఆలోచన లేదు" అని ఆరోపించారు. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ఖాళీగా ఉంచడాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షానికి కేటాయించాలని గతంలో యూపీఏ ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. కానీ, మోదీ సర్కార్ మాత్రం దాన్ని విస్మరించింది. ప్రతిపక్షానికి చిన్న పదవి కూడా ఇచ్చేందుకు వెనకడుగు వేస్తోంది. ఈ విషయంపై మోదీకి ఎన్నో సార్లు లేఖ రాశాను. కానీ, ఏ మాత్రం దీని గురించి పట్టించుకోలేదు. ఆయనకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదని దీన్ని బట్టి అవగతం అవుతోంది. " అని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు విమర్శలు గుప్పించారు.

## విద్యార్థుల సమస్యలపై రాహుల్ ఆవేదన.. ప్రధాని మోదీకి లేఖ



**ఢిల్లీ:** దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ ఈబీసీల హాస్టళ్లలో నెలకొన్న పరిస్థితులను మెరుగుపరచాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను తగిన సమయంలో అందించి, విద్యార్థులను ఆదుకోవాలని రాహుల్ కోరారు. దేశంలోని దళిత, ఎస్టీ, ఈబీసీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని రాహుల్ ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల వారికి పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లలో జరుగుతున్న జాప్యాన్ని ఆయన తప్పుబట్టారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన 90 శాతం మంది విద్యార్థుల విద్యకు కలిగించే సమస్యలను వెంటనే పరిష్కరించాలని గాంధీ మోదీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇటీవల బీహార్‌లోని దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్‌ను తాను సందర్శించినప్పుడు అక్కడి అపరిశుభ్రమైన టాయిలెట్లు, అసురక్షిత తాగునీరు, మెస్ సౌకర్యాలు లేకపోవడం, లైబ్రరీలు, ఇంటర్నెట్ అందుబాటులో లేకపోవడాన్ని చూసినప్పుడు తనకు బాధ కలిగిందన్నారు. అలాగే అణగారిన వర్గాల విద్యార్థులకు పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందించడంలో ఆలస్యం జరుగుతున్నదన్నారు. అక్కడి స్కాలర్‌షిప్ పోర్టల్ మూడు సంవత్సరాలుగా పనిచేయడంలేదని, 2021-22లో ఏ విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్ లభించలేదని రాహుల్ పేర్కొన్నారు. ఇటువంటి వైఫల్యాలు దేశవ్యాప్తంగా విస్తృతంగా ఉన్నాయని, వీటిని పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అట్టడుగు వర్గాల యువత అభివృద్ధి చెందకపోతే , దేశం అభివృద్ధి చెందదనే విషయాన్ని అందరూ అంగీకరిస్తారని తాను భావిస్తానని ఆ లేఖలో రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## అమెరికాలో లూటీ...

లాస్ ఏంజిల్స్ : అగ్రరాజ్యంలోని లాస్ ఏంజెల్స్ ప్రాంతంలో ప్రస్తుతం గొడవలు జరుగుతున్నాయి. అక్కడ పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ప్రజలు వీధుల్లోకి వచ్చి గొడవలు చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.. ఇప్పటి అక్కడ భారీ స్థాయిలో నష్టం చోటుచేసుకుంది. కార్యాలయాలు మూతపడ్డాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించింది. పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు. అయినప్పటికీ నిరసనకారులు ఆగడం లేదు. ఇక కొన్నిచోట్ల నిరసనకారులు విధ్వంసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా షాపింగ్ మాల్స్ లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. గుంపులుగా వెళ్లి లూటీలు చేస్తున్నారు. ఆ దారుణానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా శ్వేత దేశంలో స్థిరపడిన ఇతర దేశస్తులు ఈ వీడియోలను సోషల్ మీడియాలో ప్రముఖంగా ప్రచారం చేస్తున్నారు. మొత్తంగా చూస్తే అమెరికాలో కూడా అత్యంత అధ్వానమైన పరిస్థితులు ఉన్నాయని తెలుస్తోంది.పిల్లిని ఒక గదిలో బంధిస్తే.. దానిపై దాడికి పాల్పడితే అది ఒక్కసారిగా ప్రతి దాడి చేసినట్టు.. లాస్ ఏంజిల్స్ లో కూడా పరిస్థితి అలానే ఉంది. అక్కడ ప్రజలు నిర్బంధించడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది. పోలీసులపై దాడులు చేసే స్థాయికి దిగజారింది. అయితే కొంతమంది నిరసనకారులు సహనం కోల్పోయి అడ్డగోలుగా విధ్వంస కార్యక్రమాలు చేపడుతున్నారు. దుకాణాలలో లూటీలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చుతున్నారు. అందువల్లే అక్కడ పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు.షాపింగ్ మాల్స్ మూసివేసినప్పటికీ దొడ్డి దారిన వెళ్తున్న నిరసనకారులు వాటిలో ఉన్న సామాగ్రి.. డబ్బులు దొంగిలిస్తున్నారు. అయితే ఈ తరహా దారుణాలు గత రెండు రోజుల వ్యవధిలో పెరిగిపోయాయని గ్లోబల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రపంచానికి నాగరికత నేర్పామని గొప్పలు చెప్పే అమెరికాలో ఇటువంటి దారుణాలు చోటు చేసుకోవడం నిజంగా ఆశ్చర్యకరంగా ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికా కూడా ఒక సాధారణ దేశమేనని.. దానిని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని వారు ఉటంకిస్తున్నారు. " అమెరికాలో కూడా అంత గొప్పగా పరిస్థితి లేదు. ఇప్పటికే ట్రంప్ ఆధ్వర్యంలో అక్కడ ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.. రోజురోజుకు ప్రజలలో ఆగ్రహం పెరుగుతోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రపంచ దేశాలలో అమెరికా పరపతిని తగ్గిస్తున్నాయి.. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియదు. ఇప్పటికైతే జరుగుతున్న దారుణాలు విపరీతమైన పరిణామాలకు కారణమవుతున్నాయి. ఇదంతా చూస్తుంటే బాధ కలుగుతుందని" నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కారానికి అమెరికా అధికార ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

# మోదీ ఇచ్చారు.. చంద్రబాబు ఎగ్గొట్టారు

-మొదటిపేజీ తరువాయి

ఇటీవలే ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన పరిస్థితి.

మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మోదీ ఇచ్చారు.. చంద్రబాబు ఎగ్గొట్టారు

**మా హయాం.. రైతులకు స్వర్ణయుగం**

మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకే(రైతు భరోసా కేంద్రాలు)లు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. మార్కెట్‌లో పోటీ పెరిగి రైతుకు గిట్టుబాటు ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదు.

**కూటమి పాలనలో అధ్వానం**

కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సీడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో



నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టుబాటు ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ పెరిగింది. మీరెందుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు.

**చంద్రబాబుకు జగన్ హెచ్చరిక**

వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు.

# 10 మంది డేంజర్ లోనే...

**విశాఖపట్టణం :** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలపై చేస్తున్న సర్వేలలో షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయట. చాలా మంది ఎమ్మెల్యేలు ప్రజల్లో వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని సర్వేల ద్వారా స్పష్టమయిందంటున్నారు. జనసేన నుంచి గత శాసనసభ ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. పోటీ చేసిన అన్ని చోట్ల విజయం సాధించారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల్లో ఇంకా ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తుంది. అయితే ఎన్నికయిన ఎమ్మెల్యేల్లో దాదాపు పది నుంచి పదిహేను మంది పై తీవ్ర వ్యతిరేకత ఉందని పవన్ కల్యాణ్ నిర్వహించిన సర్వేలో స్పష్టమయిందని చెబుతున్నారు. ఆ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు సక్రమంగా లేదన్న రిపోర్టులు పవన్ కు చేరాయట. అలాగే సరుకులు ఇవ్వాలంటూ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో... కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు కావడంతో వారు ప్రజామస్యలను పరిష్కరించడంలో వెనకబడి ఉండటమే కాకుండా అవినీతి ఆరోపణలు కూడా ఎదుర్కొంటున్నారని తెలిసి పవన్ నివ్వెరపోయారు. పవన్ కల్యాణ్ ఏరి కోరి నిజాయితీని ప్రధాన అంశంగా తీసుకుని గత ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేశారు. కూటమి హవాలో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేలు అయిన వారికి అవినీతి చేయడం కూడా పెద్ద చేతకావడం లేదని, నేరుగా వారే చేతులు చాస్తుండటంతో ప్రజల్లో పలుచనగా మారిపోయారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇందులో మహిళ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని తెలిసింది. దీంతో పాటు కూటమిలోని పార్టీ నేతలు కూడా సహకరించకపోతుండటంతో మరింత పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్న నివేదికలు అందాయని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే కు భారీగా ఆస్తులున్నాయి. ఎన్నికలకు ముందే ఆర్థికంగా స్థిరపడిన కుటుంబమే అయినా ప్రతి పనికీ పర్సంటేజీలు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయట. ఆ



నియోజకవర్గంలో తొలిసారి జనసేన జెండా ఎగరడాన్ని టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఎమ్మెల్యేపై ఏ చిన్న అవకాశమొచ్చినా టీడీపీ, బీజేపీ నేతలే ఆ ఎమ్మెల్యేలు తమ అనుచరులతో సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతూ బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిసి పవన్ ఒకింత ఆశ్చర్యపోయారట. దీంతో పాటు నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ కూటమి పార్టీల నేతల మధ్య తలెత్తిన మనస్పర్థలు మరింత ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చేలా చేస్తున్నాయట.. ఇక గోదావరి జిల్లాలకు చెందిన ఒక ఎమ్మెల్యే పై కూడా ఆరోపణలు అధికంగా వచ్చాయి. తొలినాళ్లలో మంచి పేరు తెచ్చుకుని పవన్ దృష్టిలో పడిన ఆ ఎమ్మెల్యే చేతివాటం మామూలుగా లేదంటున్నారు. ప్రతి పనికీ పర్సంటేజీ దండుకుంటున్నారని తెలిసింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన యువకుడయిన ఆయన తన అనుచరులతో బెదిరింపులకు దిగుతూ కాంట్రాక్టర్ల నుంచి బెదిరించి మామూళ్లు వసూళ్లు చేస్తున్నారన్న సమాచారం సర్వేలో తేలింది. దీంతో వచ్చే ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న ఇరవై రెండు మంది ఎమ్మెల్యేలలో పది నుంచి పన్నెండు మంది ఎమ్మెల్యేలకు టిక్కెట్ దొరకడం కూడా కష్టమన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమవుతుంది. వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసే అవకాశాలున్నాయన్న టాక్ పార్టీలో గట్టిగా వినిపిస్తుంది.

# గత పాలన గాడి తప్పింది, సరిదిద్దుతున్నాం

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందని, ఆర్థికంగా కుదేలైందని, అటువంటి క్లిష్ట పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో సవాళ్లను అధిగమిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

**గత పాలన వైఫల్యాలు, ఆర్థిక సవాళ్లు**

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, "గత ఐదేళ్ల అరాచక పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. వాటిని తిరిగి ప్రజలకు జవాబుదారీగా మార్చడానికి కొంత సమయం పట్టింది. రాష్ట్రం ఆర్థికంగా ఎన్నడూ లేనంతగా దెబ్బతింది. దాదాపు 10 లక్షల కోట్ల రూపాయల అప్పులున్నాయి. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం, రైతుల నుంచి కొన్న ధాన్యానికి కూడా డబ్బులు జమ చేయకపోవడం వంటివి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చాయి," అని వివరించారు. ఈ సవాళ్లను అధిగమిస్తూనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పెన్షన్ల కోసం ఏటా 37 వేల కోట్ల రూపాయలు నగదు రూపంలో ఖర్చు చేయడం, ప్రతి నెలా ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించడం వంటివి తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గుంతలమయమైన రహదారులను బాగుచేయడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధిలో స్పష్టమైన మార్పు**

వైసీపీ ప్రభుత్వం చేసిన ఆరోపణలను ఖండిస్తూ, "సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. దీపం గ్యాస్ పథకం కింద కోటి మందికి మొదటి విడతలో, 92.50 లక్షల మందికి రెండో విడతలో లబ్ధి చేకూర్చాం. రైతుల నుంచి రబీలో 8,300 కోట్లు, ఖరీఫ్‌లో 3,800 కోట్ల రూపాయలతో ధాన్యం కొనుగోలు చేశాం. గత ప్రభుత్వం కేవలం 1,650 కోట్లతోనే కొనుగోలు చేసింది. పారదర్శకంగా, టెక్నాలజీని ఉపయోగించి దళారుల ప్రమేయం లేకుండా సన్నకారు రైతులకే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నాం," అని మనోహర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో పౌరసరఫరాల శాఖలో 15 వేల కోట్ల రుణాలుంటే, వైసీపీ ఐదేళ్లలో దాన్ని 41,150 కోట్లకు పెంచిందని, ఇప్పుడు తమ శాఖ బ్యాంకులనుంచి ఒక్క రూపాయి కూడా అప్పు తీసుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

**కేంద్ర సహకారం, పవన్ కళ్యాణ్ పాత్ర**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి నూటికి నూరు శాతం అండగా నిలుస్తోందని మంత్రి మనోహర్ తెలిపారు. "అమరావతి, పోలవరం విషయాల్లో కేంద్రం పూర్తి సహాయం అందిస్తోంది. ఇప్పుడు కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోంది," అని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలసీ రూపకల్పనలో, ఎన్నికల వాగ్దానాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు పారదర్శక సేవలు అందించడంలో ఆయన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. "కూటమిలో ఎవరికీ ఇబ్బంది కలగకూడదని, ముఖ్యమంత్రి చేపట్టే కార్యక్రమాలకు మద్దతివ్వాలని పవన్ కళ్యాణ్ గారు మాకు ఎప్పుడూ సూచిస్తుంటారు. కూటమిలో జనసేన పార్టీకి అందరికన్నా ఎక్కువ బాధ్యత ఉంది, ఎందుకంటే మూడు పార్టీలు కలిసి రాష్ట్రానికి మంచి చేయాలన్నదే మా ఆకాంక్ష," అని మనోహర్ ఉద్ఘాటించారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. "కష్టపడి పండించిన రైతుకు ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే 12,800 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశాం. ఇది ఒక అద్భుతమైన మార్పు. రేపటి నుంచి మధ్యాహ్న భోజన పథకం ద్వారా రాష్ట్రంలోని 41,000 ప్రభుత్వ పాఠశాలలు, 3,900 సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు సన్న బియ్యాన్ని 25 కిలోల ప్యాకెట్లలో క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నాం. పాఠశాల విద్యాశాఖ మంత్రి లోకేష్ గారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టాం," అని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికీ రేషన్ విధానం విఫలమైందని, 9,260 వ్యాన్లు కొనుగోలు చేసి 1,650 కోట్ల ఆర్థిక నష్టం కలిగించారని ఆరోపించారు. తాము ఇప్పుడు 29,760 ఫెయిర్ ప్రైస్ షాపులను బలోపేతం చేసి, 65 ఏళ్లు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు (15.74 లక్షల కుటుంబాలకు) నేరుగా ఇంటికే సరుకులు అందిస్తున్నామని, ఇప్పటికే 78% డెలివరీలు పూర్తయ్యాయని చెప్పారు. తొలి ఏడాది ప్రభుత్వంపై దృష్టి సారించామని, రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామ, వార్డు స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి, యువతకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తామన్నారు.

## సూపర్ సిక్స్‌లో మరో హామీకి గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

డీఎస్సీ, దీపం-2 పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.

తల్లులకు అభినందనలు.. విద్యార్థులకు శుభాకాంక్షలు: మంత్రి లోకేశ్

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా తల్లికి వందనం అమలుకు శ్రీకారం చుట్టామని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లులకు అభినందనలు.. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బడికి వెళ్లే పిల్లలందరికీ తల్లికి వందనం అందుతుందన్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 అమలు చేశామని పేర్కొన్నారు

## పోలవరం, బనకచర్లతో రాయలసీమ అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

నింపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. బుధవారం మంత్రి నిమ్మల రామానాయుడు కర్నూలు జిల్లాలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి నిమ్మల పాల్గొన్నారు. కల్లూరు మండలం తడకనపల్లెలో రూ.678.50 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించారు. రూ.141 లక్షలతో కర్నూలు - అనుగొండ రోడ్డు నుంచి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా పాల్గొన్నారు. తడకనపల్లి గ్రామం మహిళలు దేశానికే గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా డ్వాక్రా సంఘాలు తీసుకువచ్చి, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ఏపీ సీఎం చంద్రబాబుదేనని మంత్రి నిమ్మల రామానాయుడు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన తర్వాతే మహిళలకు పూర్తిస్థాయిలో స్వాతంత్రం వచ్చిందని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత కోసం దీపం పథకాన్ని సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే పెంచిన పెన్షన్ అందించామని వెల్లడించారు మంత్రి నిమ్మల రామానాయుడు. రూ.1000లు పెన్షన్ పెంచడానికి జగన్‌కి ఐదేళ్లు పట్టిందని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కర్నూలు జిల్లాలో 2294 పనుల కోసం రూ.2014 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పలు కీలక పరిశ్రమలు తీసుకురావడం జరిగిందని చెప్పారు. 5653 హెక్టార్ల డ్రిప్‌ను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. రూ.3800 కోట్లు హంద్రీనీవా ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు వేగవంతం చేశామని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. గత ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, తట్ట మట్టి కూడా తీయలేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మోటార్లను సైతం పూర్తి స్థాయిలో వాడుకోలేదని చెప్పారు. 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుంటే, అందులో కర్నూలు జిల్లాకే 30 శాతం పోస్టులు కేటాయించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## ఫ్యాన్ పార్టీకి ఊపిరి

-మొదటిపేజీ తరువాయి

మధ్య సఖ్యత లేకపోవడంతో పాటు నియోజకవర్గాల్లో విభేదాలు తీవ్ర స్థాయిలో ఉండటంతో లోకల్ గా ఉండే వైసీపీ నేతలు కూడా తమ ఆలోచనను మార్చుకున్నారని చెబుతున్నారు. నిన్న మొన్నటి వరకూ అవసరమైతే కూటమిలోని ఏ పార్టీలోనైనా చేరేందుకు సిద్ధమయ్యేందుకు ప్రయత్నించిన వైసీపీ నేతలు ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనను మార్చుకున్నారు. వీడిన నేతలు... పైగా గత ఎన్నికలకు సమయంలో టిక్కెట్లు రాని కొందరు పార్టీని వీడి కొందరు వెళ్లిపోయారు. చివరి నిమిషంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ వంటి పార్టీల్లో చేరి పోటీ చేసి చేతులు కాల్చుకున్నారు. ఓటమి పాలయిన తర్వాత తిరిగి వైసీపీలోకి చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. ముందుగా జిల్లా పార్టీ అధ్యక్షులతో టచ్ లోకి వెళ్లిన నేతలు జగన్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారని తెలిసింది. వచ్చే ఎన్నికలకు తాము పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తమకు ఉన్న ఆర్థిక బలంతో పాటు అనుచరుల బలం, ఓటు బ్యాంకు విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని కొందరు నేతలు జిల్లా స్థాయి నేతలను అప్రోచ్ అవుతున్నట్లు సమాచారం. జగన్ గ్రీన్ సిగ్నల్ కోసం... అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ నుంచి గ్రీన్ సిగ్నల్ అందకపోవడంతో చేరికలు ఇంకా మొదలు కాలేదని వైసీపీ సీనియర్ నేతలు చెబుతున్నారు. జగన్ అన్ని నివేదికలు చూసిన తర్వాత వారిలో కొందరి చేరికలకు అంగీకరించే అవకాశముందని తెలిసింది. ఇందులో రాయలసీమకు చెందిన నేతలు కొందరున్నారని చెబుతున్నారు. ఇక ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గానికి చెందిన నేతలు కూడా గత ఎన్నికల్లో టిక్కెట్ రాక పార్టీని వీడి వెళ్లిపోయారు. వారిలో కూడా కొందరు తిరిగి వైసీపీ గూటికి చేరుకునే ప్రయత్నం చేస్తుండటం విశేషం. అయితే జగన్ అన్ని రకాలుగా ఆలోచించి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారని తెలిసింది.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం బడులు ప్రారంభమైన తొలిరోజే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు' పంపిణీ చేసేందుకు కూటమి సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. జూన్ 12న స్కూళ్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు కిట్లు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20లోపు పంపిణీ పూర్తి చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించింది. ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనీఫాం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ అందించనున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీని ఇవ్వనున్నారు. ఇప్పటికే దాదాపు 95 శాతం పాఠ్యపుస్తకాలు మండల కేంద్రాలకు చేరాయి. జూన్ 1వ తేదీ నుంచే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంకావడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇప్పటికే నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలను విద్యాశాఖ అందించింది.ప్రతి విద్యార్థికి అందించే విద్యార్థి మిత్ర కిట్‌పై ప్రభుత్వం సగటున రూ.2,279 ఖర్చు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు మొదటి సెమిస్టర్‌కు 1,67,81,374 పాఠ్యపుస్తకాలు అవసరం కానున్నాయి. వీటిలో ఇప్పటి వరకు దాదాపు 1,60,11,028 పుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు పంపించడం జరిగింది. అక్కడి నుంచి మండలాలకు 1,59,24,360 చేరాయి. అక్కడి నుంచి పాఠశాలలకు అన్ని వస్తువులు కలిపి కిట్‌గా అందించనున్నారు.2025-26 విద్యా సంవత్సరానికి 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి రూ.953.71 కోట్లు ఖర్చు కానుంది. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు ఏకరూప దుస్తులకు కుట్టుకూలి కింద రూ.120 అందిస్తారు. ఇక 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు. ఏకరూప దుస్తులను ఈ ఏడాది సరికొత్త రంగులో అందించనున్నారు. ఆలీవ్ గ్రీన్ ప్యాంట్-గౌను, లైట్ ఎల్లో, గ్రీన్ చారల చొక్కా అందించనున్నారు. ఇక ఆరో తరగతి విద్యార్థులకు ఆంగ్లం-ఆంగ్లం-తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు అందించనున్నారు.

## పొదిలిలో రాళ్లదాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తాం

**అమరావతి:** పొదిలిలో వైకాపా సైకోల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై దాడి చేస్తారా అని ప్రశ్నించారు. రాళ్లదాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామన్నారు. "జగన్ మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారు. ఇప్పుడేమో మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వారికి మద్దతిస్తున్నారు. సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేసి.. కోర్టుకు ఈడ్చారు. పొదిలిలో వైకాపా చేసిన దాడికి జగన్ క్షమాపణ చెప్పాలి" అని లోకేశ్ అన్నారు.

**జగన్ ఉన్మాద మనస్తత్వానికి ఇది నిదర్శనం: దేవినేని ఉమ**

పొదిలిలో మహిళలపై సైకోలతో దాడి చేయించడం దుర్మార్గమని తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమ అన్నారు. పొదిలిలో రాళ్లదాడి.. జగన్ ఉన్మాద మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై రాళ్ల దాడి చేశారని మండిపడ్డారు. పోలీసుల తలలు పగలగొట్టిన వైకాపా సైకో మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.


## సంపాదకీయం

# బాలల సంక్షేమమే సమాజ సంక్షేమం

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, వివిధ దేశాలలో చట్టాలు ఎన్ని చేసినా అవి అమలుకు నోచుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితి ప్రత్యేక విభాగమైన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 2002లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంను ప్రారంభించింది. ప్రపంచంలో అసంఘటిత రంగంలో బాల కార్మికుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఉదాహరణకు ఇళ్లలో పనిచేసే బాలలు. వాస్తవానికి అనేక సందర్భాల్లో బాలకార్మిక వ్యవస్థ ప్రభుత్వ లెక్కల్లోకి రాదని కూడా జాతీయ బాలల హక్కుల కమిషన్ పేర్కొంటోంది. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగంమందిబీ ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మాని వేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55% షెడ్యూల్డ్ తెగల్లో 63% దాకా ఉందని అంచనా. బడి మానేసిన ప్రతి పిల్లవాడూ అనివార్యంగా బాలకార్మికుడిగానే జీవిస్తున్నాడని వివిధ అధ్యయనాలు తెలియ జేస్తున్నాయి. ఫలితంగా బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు పెరుగు తున్నాయి. 2005 నాటికి జాతీయ బాలల కార్యాచరణలో భాగంగా బాల కార్మిక వ్యవస్థ నిషేధంతో పాటు బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని లక్ష్యంగా పెట్టు కున్నారు. కానీ, ఈ లక్ష్య సాధనలో విఫలమయ్యాం. ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం జరుపు కుంటున్నా ప్రయోజనం లేకుండా పోయింది. అందమైన బాల్యాన్ని లేకుండా చేయడం అతి పెద్ద మానవ హక్కుల ఉల్లంఘన. బాలకార్మిక వ్యవస్థను రద్దు చేయాలన్నా లేదా బాల్య వివాహాలను పూర్తిగా నిషేధించాలన్నా ముందు జరగాల్సింది సార్వత్రిక ప్రాథమిక విద్యను అందుబాటులోకి తేవడం. అందుకే విద్యను ప్రాథమిక హక్కుగా చేశారు. చట్టం అమల్లో భాగంగా బడి బయట ఉన్న పిల్లలను, మధ్యలో మానేసిన వారిని తిరిగి బడిలో చేర్పించడం సవాలుగా మారింది. విద్యా హక్కు చట్టం హామీ ఇచ్చినవిధంగా వీరందరికీ వాళ్ల వయసుకు తగిన తరగతిలో చేర్పించి విద్యనం దించడమూ ఒక సవాలే. మధ్యలో బడి మానేయకుండా చూడటానికి ఎనిమిదో తరగతి వరకూ పిల్లలకు డిటెన్షన్ పద్ధతి ఉండకూడదనిబీ వీరిని సమగ్ర, నిరంతర మూల్యాంకన పద్ధతి ద్వారా పరీక్షించాలని విద్యాహక్కు చట్టం చెబుతోంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతి ఒక్కరూ అవసరమైన స్థాయిలో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించ గలిగేలా చేయాల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోంది. బాలలు బాల కార్మికులుగా మారకుండా చేసేందుకు విద్యాహక్కు చట్టంలో అనేక ఇతర నిబంధనలూ ఉన్నాయి. విద్యా సంవత్సరంలో ఏ సమయంలో వచ్చినా తగిన తరగతిలో చేర్చుకోవాలి. అవసరమైన అదనపు శిక్షణ ఇవ్వాలి. దండన లేని బోధన అందించాలి. బడిలో ఉండాల్సిన పిల్లలు అందులో చేరక పోవడానికి, మధ్యలో బడి మానేసి బయట ఉండటానికి తల్లిదండ్రుల పేదరికం, సామాజిక వెనక బాటుతనంబీ పిల్లలకు అనుకూలంగా లేని బోధనాంశాలు, బోధనా ప్రణాళిక తదితర కారణాలు ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని 24, 39, 45వ అధికరణలు పిల్లలకు శ్రమ దోపిడీ నుంచే కాకుండా ఇతర రక్షణలనూ కల్పిస్తున్నాయి. వయసుకు తగని ఆర్థిక కార్యకలాపాలు, వృత్తుల్లో పని చేయకుండా భారత రాజ్యాంగం పిల్లలకు రక్షణ కల్పిస్తోంది. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి భారత ప్రభుత్వం త్రిముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది. మొదటిది: బాల కార్మిక చట్టాల అమలుబీ రెండోది: బాలల సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన, అమలుబీ మూడోది: బాల కార్మిక వ్యవస్థ అధికంగా ఉన్న ప్రదేశాలు, రంగాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనా పథకాలను అమలు చేయడం. 1986లో చేసిన బాల కార్మిక వ్యవస్థ నిషేధ, నియంత్రణ చట్టం నోటిఫై చేసిన ప్రమాదకర వృత్తుల్లో బాలకార్మికులుండటాన్ని నిషేధిస్తోంది. ప్రస్తుతం ఇలాంటి 18 ప్రమాదకర వృత్తులను, 65 ప్రమాదకర ప్రక్రియలను గుర్తించారు. రాజ్యాంగంలోని 24, 39, 45వ అధికరణలు పిల్లలకు శ్రమ దోపిడీ నుంచే కాకుండా ఇతర రక్షణలనూ కల్పిస్తున్నాయి. బాలలు ఆరోగ్యంగా జీవించే హక్కు వుంది, సామాజిక భద్రత పొందే హక్కువుంది. ఉచిత నిర్బంధ విద్యను పొందడం బాలల హక్కు. బాలలకు విశ్రాంతిగా వుండే హక్కువుంది. ఆటలు వినోద కార్యక్రమాల్లో పాల్గొనే హక్కు వుంది. ప్రమాదకరమైన పనులు గనుల్లో, పేలుడు పదార్థాల తయారీలో, హోటళ్ళలో బాలల్ని పని చేయించరాదు. మారక ద్రవ్యాల నుండి బాలలను దూరం చేయాలి. వారికి అందుబాటులో వుంచడం, వారి ద్వారా తెటప్పించు కోవడం నేరం.బాలల్ని నిర్బంధించరాదు. లైంగిక ధూషణ చేయరాదు. బాలల సంక్షేమానికై దోపిడి ఏ రూపంలో వున్నా ప్రభుత్వాలు నిషేధించాలి. 18 సంవత్సరాలలోపు వయస్సు బాలల్ని విడుదల చేయటానికి వీలులేని నేరాలకు ఉరి శిక్షగాని, యావజ్జీవ శిక్షగాని విధించరాదు. భారత దేశంలో పుట్టిన 12 మిలియన్ల బాలికల్లో 3 మిలియన్ల మంది తమ 15వ పుట్టిన రోజును, ఒకమిలియన్ మంది తమ మొదటి పుట్టిన రోజును జరుపు కోకుండానే మరణిస్తున్నారు. లింగ విచక్షణ వల్ల ప్రతి ఆరుగురిలో ఒక బాలిక చావుకి గురవుతుంది. 50% బాలబాలికలకు పోషకాహారం అందడం లేదు. బాలురలో 5 గురిలో ఒకరు, బాలికలలో ఇద్దరిలో ఒకరు పోషకాహారం పొందడం లేదు. ఇక 2 సం.ల వయస్సు లోపు శిశువులలో 58% మందికి పూర్తిగా వాక్సి నేషన్ అందడం లేదు. 24% పిల్లలకి ఎలాంటి వాక్సినేషన్ ఇవ్వలేదు. దేశంలో 60% పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారు. దేశంలోని వ్యాపార లైంగిక వృత్తుల్లో 40% బాల బాలికలే. "ఇంటర్ నేషనల్ సెంటర్ ఆన్ లేబర్" నివేదిక ప్రకారం దేశంలో 25 మిలియన్లు నుంచి 30 మిలియన్ల వరకు బాల కార్మికులున్నారు. దేశంలో 50% బాలలు పాఠశాలలకే వెళ్ళడం లేదు. ఇలా చెప్పుకొంటూ పొత్తే దేశంలో బాలల జీవితం కన్నీటిమయం. నేటి బాలలే రేపటి పౌరులు. నవభారత నిర్మాతలు. ఈ మాటలు వినడానికి వింపుగా వున్నాయి. కాని పైన వివరించిన స్థితిగతులు పరిశీలిస్తే రేపటి పౌరులకు మనం ఇస్తున్న ప్రోత్సాహం ఇదా? అని ఆలోచించక తప్పదు. ప్రపంచంలో మరే దేశంలో లేనంత పెద్ద సంఖ్యలో పిల్లలున్న దేశం మనదే. దేశంలో నేడు 18 సంవత్స రాలలోపు వున్న వారి సంఖ్య 45 కోట్లు. ఇటువంటి యవతరాన్ని ఆరోగ్యకరమైన వాతావరణంలో పెంచి ఆరోగ్యకరమైన పౌరులుగా తీర్చి దిద్దాల్సిన భాధ్యత అందరిపై ఉన్నది. తల్లిదండ్రులు తమ బిడ్డలకు సకాలంలో వాక్సినేషన్ ఇప్పించాలి. విద్యను అందించాలి. ప్రభుత్వం ఆర్యోగ్య, విద్యారంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో నిధులు కేటాయించాలి. సమాజంలోని అందరూ బాలల సంక్షేమం తమ సంక్షేమంగా భావించి సంవత్సరంలో ఒక్కరోజు తమ సంపాదనను పిల్లల సంక్షేమానికి విరాళంగా ఇవ్వాలి. 'నేటి బాలలే రేపటి పౌరులు" అనేది నినాదం కాకుండా విధానంగా మారితే దేశంలో బాలల జీవితం ఆనంద దాయకం. మరి ఆరోజుకై అందరం స్పందిద్దాం.

# విశ్వమానవుడు సి.నా.రె

సి.నా.రె అనే మూడక్షారాలు తెలుగు, ఉర్దూ, సంస్కృతం మూడు భాషల సంగమం. సాహిత్య లోకం, సినీ లోకం, అధ్యాపక లోకం అనే మూడు లోకాల మిశ్రమం. డా. సి. నారాయణరెడ్డి అవిభక్త కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, హనుమాజిపేట గ్రామంలో కర్షక కుటుంబంలో (గురుపూర్ణిమ)నాడు 29.7.1931 నాడు జన్మించారు. తల్లి బుచ్చమ్మ, తండ్రి మల్లారెడ్డి. నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. దేవుని మొక్కు వల్ల కొడుకు పుట్టాడని, సత్య నారాయణరెడ్డి అని పేరు పెట్టుకున్నారు. అయితే సిరిసిల్ల మాధ్యమిక పాఠశాలలో కొడుకును చేర్పించే సమయాన 'సి.నారాయణరెడ్డి' - అని నమోదు చేయించడం చేత, అదే పేరు స్థిరపడింది. హనుమాజి పేటలో ఆనాడు ప్రభుత్వ పాఠశాల లేనందువల్ల, వ్యక్తిగతంగా ఒక ఉపాధ్యాయుడు నడిపిన వీధి బడిలో ఆయన చదువుకు శ్రీకారం చుట్టి, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. తరువాత సిరిసిల్లలో ఉర్దూ మాధ్యమంలో తెలుగును ఒక ఐచ్ఛిక విషయంగా గ్రహించి, మాధ్యమిక స్థాయి విద్యను అభ్యసిం చారు. 1948లో కరీంనగర్ లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశారు. సినారెలో సహజంగా సృజనాత్మకశక్తి, లయాత్మకత, చిన్ననాటి నుండే ఉన్నాయి. చిన్నప్పటినుండి మట్టిలో పుట్టిన జానపదగీతాలను ఆలపించే వారు. హరికథలు, బుర్రకథలంటే చెవి కోసుకునే వారు. హరికథా కథనాన్ని ఆశువుగా, సంగీతాత్మకంగా అనుకరించే వారు. వేములవాడ వాస్తవ్యులు చౌటి నరసయ్య హరికథా గానం ఆయనకు ఛందస్సు పట్ల మక్కువ, అభిరుచి కలగడానికి ప్రేరకమైంది. ఆరేడు తరగతుల నుండే కవితలు వ్రాయడం మొదలు పెట్టారు. ఛందస్సంటే తెలియని దశ అది. ఏడవ తరగతిలో సీస పద్యమని తెలియని దశలో "ఒకనాడు ఒక నక్క ఒక అడవిలో పొట్ట కోసర మెటో పోవుచుండె' అనే పంక్తితో ప్రారంభించి పద్యం వ్రాస్తే – అది సీసపద్యమని తెలిసి ఛందస్సుకు సంబంధించిన కొన్ని మెలకువలను తెలిపారు దూపాటి వేంకట రమణాచార్యులు. తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడు వ్రాసిన–"మారుటెన్నడో విషంపు గుండెలీ జగాన మారుటెన్నడో" అనేది సినారె తొలి గేయం. పదవ తరగతిలో ఉన్నప్పుడు - "వెన్నవంటి మనసున్నవానికి, అన్నమేమొ కరువాయె ఉన్నవాని కింతన్న వీడుదా మన్న గుండె లేదాయె" వంటి పాటలు రాశారు. కరీంనగర్ విద్యార్థి మహాసభలో –విజయంబు సాధించినావా – విద్యార్థి, నీ వీర భావాలు నింగి వ్యాపించగాబీ నీ వైరి చిత్తాల నేల కంపించగా" వంటి గేయాలు రచించి పాడారు. ఉన్నత పాఠశాల విద్యాభ్యాస కాలంలోనే, నైజాం రాష్ట్రానికి స్వాతంత్ర్యం రావాలని జరిపిన విద్యార్థుల సత్యాగ్రహంలో పాల్గొన్నారు. హైదరాబాదు ఛాదర్ఘాట్ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ మీడియట్ (1948%–%49) ముగించారు. ఇంటర్ చదువుతున్న సమయంలో జువ్వాడి గౌతమరావు సంపాదకత్వంలో వెలువడే 'జనశక్తి' పత్రికలో ఆయన కవిత తొలిసారిగా ప్రచురితమైంది. ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం అనే పద్య నాటికలను వ్రాశారు. 'భలే శిష్యులు' వంటి సాంఘిక నాటికలను రచించారు, ప్రదర్శించి, నటులుగా తామూ పాత్రధారణ చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉర్దూ మాధ్యమం లోనే 'బి.ఏ.' (1952) చదివారు. బి.ఏ. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు,



ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల సాహితీ సంచిక %–% 'శోభ'కు సంపాదకత్వం నిర్వహించారు. 1954లో ఎం.ఏ. పట్టా పొందారు. ఎం.ఏ. విద్యార్థిగా 'సినీ కవి' అనే నాటికను వ్రాసి, 'మకరంద మూర్తి' అనే పాత్రను ధరించి, దర్శకత్వం వహించి, ఉత్తమ బహుమతిని అందుకున్నారు. 'ఆచార్య కె. గోపాలకృష్ణారావు, ఆచార్య పల్లా దుర్గయ్య, ఆచార్య దివాకర్ల వేంకటావధాని తదితరులు ఆయన గురువులు. ఎం.ఏ. పూర్తి చేసి, 1954–55లో కొంతకాలం, సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పార్ట్ టైం లెక్చరరుగా పనిచేసి, అదే కాలేజీలో 1955లో ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగం ఆరంభించారు. 1958–59లో నిజాం కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచే స్తునే 1957 నుండి 1962వరకు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సూచనను అనుసరించి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో - 'ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయ ములు, ప్రయోగములు' అనే విషయంపై పరిశోధన సాగించి, 1962లో పిహెచ్.డి. పట్టాను పొందారు. 1963లో ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో 'రీడర్' అయ్యారు. 1976లో ఆచార్యులై, 1981 వరకు బోధన సాగించారు. నారాయణరెడ్డి భార్య సుశీల కాగా, నలుగురు కూతుళ్ళకు - గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి అని పేర్లు పెట్టు కున్నారు. ఆయన 50వ జన్మ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అధికార భాషా సంఘాధ్యక్ష పదవిని అందించింది. ఆ జన్మదినోత్సవ సన్మాన సభలో నారాయణరెడ్డి –"ఎవరికి ఈ సన్మానం, ఎందుకు ఈ సన్మానం, చెట్టంతటి పేరొందిన చిగురుకు ఈ సన్మానం" అని ప్రారంభించి... "పేరేమో సింగిరెడ్డి నారాయణరెడ్డి కాని, కులం కీళ్ళు విరిచే నాకలానికీ సన్మానం" అంటూ ఒక గేయ కవిత చదవగాబీ సభంతా హర్ష ధ్వానాలతో మారుమ్రోగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా 4–9–1981 నుండి 7–8–1985 వరకు, సార్వత్రిక విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులుగా, తర్వాత దేశంలో ప్రథమ సార్వత్రిక విశ్వ విద్యాలయమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులై, 8.8.1985 నుండి 20.6.1989 వరకు, విధులను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్ష పదవిని 21.6.1989 నుండి 4.11.1992 వరకు నిర్వహించారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ స్నాతకోత్సవం తెలుగులో నిర్వహింప బడిన సందర్భంలో, అప్పటి ఛాన్స్ లర్, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాల్గొనగా, ఉప రాష్ట్రపతి డా. శంకర్ దయాళ్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు.

7.7.1991నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవంలో, నాటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. 1990 మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో 'మూడవ అఖిల భారత తెలుగు మహాసభలు' నిర్వహింప బడ్డాయి. అంతేకాక, మారిషస్ లో 1990 డిసెంబర్ లో "మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు" నిర్వహించింది ఈ తెలుగు విశ్వవిద్యాలయమే. సినారె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హెూదాలో భాషా సాంస్కృతిక సలహాదారుగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆ తరువాత 1997 జులై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా పని చేశారు. ఆ సమయం లోనే భారత రాష్ట్రపతి రాజ్యసభ సభ్యునిగా నామనిర్దేశం చేయగా, 27.8.1997 నుండి 26.8.2003 వరకు కొనసాగారు. దక్షిణ భారతం నుండి రాజ్యసభ సభ్యులుగా నియమింప బడిన ప్రథమకవి ఆయనే కావడం విశేషం. నవ్వని పువ్వు" (1953) మొదలుకొని, %–% 'అలలెత్తే అడుగులు' (2013), నింగికెగిరే చెట్లు (2014) వరకు 18 ప్రక్రియలలో సుమారు 90 గ్రంథాలు రచించారు. మాకందా'లను అందించడంలో, వచన కవిత్వంలో వైవిధ్యాన్ని ప్రదర్శించడంలో 'ప్ర'పంచ పదులను నిర్మించడంలో %–% తెలుగు గజళ్ళకు మానవీయ దృక్పథాన్ని అనుసంధించడంలో, ప్రతీకాత్మకంగా వచన కవితలో 'ఇతిహాస కావ్యాన్ని'%–%'విశ్వంభర'ను నిర్మించడం లో, 'మట్టీ – మనిషీ – ఆకాశం' వంటి వచన కవితా 'కావ్యేతి హాసాన్ని' సంవిధాన సంపన్నంగా సృజించడంలో, 'పాటలో ఏముంది నా మాటలో ఏముంది' వంటి స్వీయ చలన చిత్ర గీతికా వ్యాఖ్యా రచనలో, ఋతు వర్ణనలను జీవితానికి సమన్వయిస్తూ 'ఋతుచక్రం' వంటి కావ్య రచనలో, గేయ కావ్యాలకు పద్య కావ్య ప్రౌఢిని, ప్రామాణికతనూ సంతరించడంలో, శతశతాధిక నూతన పదబంధ కల్పనంలో మహాకవి సినారె ప్రయోగశీలం ప్రస్ఫుట మవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసకులుగా ఉంటూనే, 1962లో ఎన్టీ రామారావు ఆహ్వానంపై చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. తొలి సినీ గీతం %–% "నన్ను దోచుకొందువటే". 'గులేబకావళి కథ' చిత్రంలోని పాటలన్నీ ఆయన వ్రాసినవే. ఆనాటి 'గులేబకావళి కథ' చిత్రం నుండి ఇటీవలి 'అరుంధతి', 'మేస్త్రీ' సినిమాల వరకు, మూడున్నర వేలకు పైగా సినిమా పాటలు రచించి, చలన చిత్ర జగత్తులో తమ ప్రత్యేక స్థానాన్ని భద్రపరచు కున్నారు. 'ఏకవీర', 'అక్బర్ సలీమ్ అనార్కలీ' అనే రెండు చిత్రాలకు సంభాషణలు కూడా రచించారు. తెలుగువారే కాక శంకర్ జైకిషన్, సి. రామచంద్ర, ఓ.పి. నయ్యర్, రవీంద్ర జైన్, ఉషా ఖన్నా, బప్పీ లహరి %–% వంటి ప్రముఖ హిందీ సంగీత దర్శకులు 50 మందికి పైగా కలిసి పనిచేశారు. ఘంటసాల గళం నుండి సినారె గీతాలధికంగా జాలు వారాయి. మూగజీవులు, శభాష్ పాపన్న, మొగుడా పెళ్ళామా, తూర్పు పడమర చిత్రాలలో కావ్య సంబంధమైన పాత్రలలో ఆయన కనిపించారు. నారాయణ రెడ్డి, హైదరాబాద్ లోని కేర్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ 2017, జూన్ 12 సోమవారం రోజున ఉదయం ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# బాల్యాన్ని ఇటుక బట్టీల్లో కాల్చవద్దు !

అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్వచనం ప్రకారం, బాలల్ని ఉపాధులు లేదా ఉద్యోగాల ఉచ్చులో బంధించి వారి బాల్యాన్ని, శక్తియుక్తులను, గౌరవాన్ని, సంపూర్ణ ఎదుగుద లను, శారీరక మానసిక ఆరోగ్యాన్ని హరింపజేసే లేదా నలిపి వేసే ప్రయత్నాలను బాల కార్మిక వ్యవస్థ అని అంటాం. అంతర్జాతీయ, జాతీయ చట్టాలు, నియమనిబంధనలకు వ్యతిరేకంగా పిల్లలను (5 నుంచి 17 ఏండ్ల లోపు) కార్మికులుగా మార్చి వారి బంగారు భవితను బుగ్గిపాలు చేయడాన్ని బాల కార్మిక దురాచారం అని అర్థం చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 160 మిలియన్ల బాల కార్మికుల బతుకులు ఉపాధుల పేరుతో బుగ్గిపాలు అవుతున్నాయి. వీరిలో వయస్సు 5 - 11 ఏండ్ల లోపు ఉన్న బాలలు 48 శాతం, 12 - 14 ఏండ్ల వారు 28 శాతం, 15 - 17 ఏండ్ల లోపు పిల్లలు 24 శాతం ఉండడం గమనించారు. ఆఫ్రికాలో 20 శాతం బాలలు, ఏసియా పసిపిక్‌లో 7 శాతం, అమెరికన్లు 11 శాతం, యూరోప్–సెంట్రల్ ఆసియాలో 4 శాతం, అరబ్ ప్రాంతాల్లో 3 శాతం బాల కార్మికులు నమోదు అవుతున్నారు. ప్రపంచ బాల కార్మికుల్లో దాదాపు 56 శాతం మధ్య ఆదాయ దేశాల్లోనే ఉండడం ఆశ్చర్యంగా ఉన్నది. బాల కార్మిక వ్యవస్థను రూపు మాపడంలో భారత్ కొంత ప్రగతిని సాధించినప్పటికీ మరింత దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం ఏర్పడుతున్నది. 2011 వివరాల ప్రకారం, 5 - 14 ఏండ్ల లోపు బాల కార్మికులు 43.53 లక్షల ఉన్నారని, 2001లో వీరి సంఖ్య 1.26 కోట్లు ఉండేదని గమనించాలి. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక–ఆర్థిక సమస్యలతో బాల కార్మిక వ్యవస్థ ప్రధానంగా ముడిపడి ఉంటుంది. భారత బాల కార్మికులు అధికంగా వ్యవసాయం, నిర్మాణ రంగం, ఇటుక బట్టీలు, బాణాసంచా తయారీ కేంద్రాలు, కార్పెట్ పరిశ్రమ, మైనింగ్, రెస్టారెంట్లు లాంటి రంగాల్లో మగ్గుతున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం 14 ఏండ్ల లోపు పిల్లలను చట్టవ్యతిరేకం గా పనిలో పెట్టుకోవడం లేదా ప్రమాదకర పరిస్థితుల్లో బతుకులను గడపడం చట్టవ్యతిరేకమని తెలుపుతున్నది. బాల కార్మిక దురాచారాన్ని రూపుమాపడానికి 1986 బాల కార్మిక చట్టం, 2017 బాల కార్మిక చట్ట సవరణ, 1987లో బాల కార్మికుల జాతీయ పాలసీ లాంటివని తేవడం, అమలు పరచడం జరుగుతున్నది. ఐరాస–అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్ఓ)–యూనిసెఫ్‌ల చొరవతో ప్రతి ఏట 12 జూన్‌న "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ( వరల్డ్ డే



అగెనిస్ట్ చైల్డ్ లేబర్)"ను పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ వేదికగా బాల కార్మిక దురాచారాన్ని కట్టడి చేయడం, అవగాహన కల్పించడం, కఠినంగా చట్టాలు అమలు చేయడం, బాలలకు/కుటుంబాలకు సరైన సహాయాలు అందించడం లాంటివి జరుగుతున్నాయి. 2025 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ఇతివృత్తంగా "ప్రగతి స్పష్టమే కాని ఇంకా చేయాల్సింది ఉంది : బాలకార్మిక దురాచార నిర్మూలన వేగం పెంచుదాం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. బాలలు చదువుకోవడం, ఆడు కోవడం, సురక్షిత బాల్యం కొనసాగడానికి మాత్రమే అవకాశం కల్పించాలని కుటుంబ పెద్దలు తెలుసుకోవాలి. పిల్లల శ్రమను దోపిడీ చేయడం, చిన్నారి చేతులకు/దేహానికి/మనస్సుకు గాయాలు చేయడం, బాలల బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుంచేయడం అమానవీయం, ఆక్షేపణీయం అని నినదించాలి. బాల కార్మిక దురాచార నిర్మూలనకు సవాళ్లుగా పేదరికం, నిరక్షరాస్యత, తల్లితండ్రుల నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు, విద్యకు దూరంగా ఉండడం, సామాజిక కట్టుబాట్లు, చట్టాల అమలులో నిర్లక్ష్యం, సామాజిక అంగీకారం, ప్రలోభ యాజమాన్యాలు, అవగాహన లోపం, పౌర సమాజ నిశ్శబ్దం లాంటివి అడ్డుగా నిలుస్తున్నాయి. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి తీసుకోవలసా చర్యల్లో పేదరిక నిర్మూలన, తల్లితండ్రులకు ఉద్యోగ ఉపాధుల కల్పన, పాఠశాలల అందుబాటు, అక్షరాస్యత/అవగాహన పెంచడం, సామాజిక భద్రత కల్పించడం, ప్రభుత్వాలు/పౌర సమాజం/అంతర్జాతీయ సంస్థల సమైక్య కృషి, విద్యపై పెట్టుబడులు పెంచడం, నైపుణ్యాల వృద్ధి, వయోజనులకు ఉద్యోగ కల్పన లాంటివి నిత్యం కొనసాగాలి. బాలల ఆరోగ్య సంరక్షణ, పిల్లల గౌరవాన్ని కాపాడడం, విద్య అవకాశాలు కల్పన, ఆటపాటల కొనసాగింపుకు గట్టి కృషి జరగాలి. ప్రమాదకర పరిస్థితుల్లో పని చేస్తున్న బాలల మనసులకు పడుతున్న తూట్లు, విరుగుతున్న ఎముకలు, శ్వాస ఇబ్బందులు, శారీరక గాయాలు, విష రసాయనాల దుష్ప్రభావాలు, ఆందోళనలు, మానసిక ఒత్తిడి, భావోద్వేగ సమస్యలు, సామాజిక–శారీరక–మానసిక ఎదుగుదల సమస్యలు, చిన్నారుల శ్రమ దోపిడీ లాంటివి బాల్యాన్ని చిదిమేయడం నేటి డిజిటల్ యుగంలో సహితం జరగడం సోచనీయం. ఇప్పటికైనా బాల కార్మిక దురాచారాన్ని ప్రపంచం నుంచి పాతాళానికి తరిమేద్దాం, బాలలకు పూర్తి స్వేచ్ఛనిద్దాం.

# ‘కిషన్‌రెడ్డి, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే

కేసీఆర్ ఫ్యామిలీపై అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని కామెంట్స్ చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

**కిషన్ రెడ్డిపై ఫైర్**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర



కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. ‘కిషన్‌రెడ్డి, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే. నేను అధికారంలో ఉ?న్నంత వరకూ కాంగ్రెస్ పార్టీలోకి కేసీఆర్ కుటుంబానికి నో ఎంట్రీ. కేసీఆర్ కుటుంబ సభ్యులే తెలంగాణకు శత్రువులు. నేను ఉన్నంత వరకు కవితకు కాంగ్రెస్‌లోకి ప్రవేశం లేదు. కవిత చేస్తున్న దంతా అసెంబ్లీ రౌడీ సినిమా తరహా డ్రామా. ?కేటీఆర్ చెప్పినట్టే కిషన్‌రెడ్డి నడుచుకుంటున్నారు. తెలంగాణపై ఒక్కరోజు కూడా కిషన్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదు. రీజినల్ రింగ్ రోడ్డు సహా అనేక ప్రాజెక్టులను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు భూసేకరణ నేనే క్లియర్ చేశాను. సామాజిక అంతరాలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుంది. నక్సలిజం ఎప్పటికీ అంతం కాదు. ఇప్పుడు కొంత తగ్గినా వివిధ రూపాల్లో మళ్లీ వస్తుంది’ అని చెప్పుకొచ్చారు.

11 శాఖల్లో ఏది.. ఎవరికి?

మంత్రులకు శాఖల కేటాయింపుపై ముఖ్యమంత్రి రేవంత్ క్లారిటీ ఇ?వ్వడంతో కొత్త చర్చ మొదలైంది. ప్రస్తుతానికి సీఎం రేవంత్ వద్ద కీలకమైన విద్యాశాఖ, మున్సిపల్, హెూంశాఖ, క్రీడా శాఖతో పాటు 11 శాఖలు ఉన్నాయి. ఈ శాఖల్లో ఏయే శాఖలు కొత్త మంత్రులకు కేటాయిస్తారనేది ఆసక్తికరంగా మారింది. విద్యాశాఖ, హెూంశాఖపై ప్రధానంగా చర్చ నడుస్తోంది.

నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# జేఎన్టీయూ విద్యార్థులకు షాక్.. ఆ కోర్సు ఎత్తివేస్తూ సంచలన నిర్ణయం!

**హైదరాబాద్ :** జేఎన్టీయూలో బీబీఏ చదవాలనుకుంటున్న విద్యార్థులకు వర్సిటీ షాక్ ఇచ్చింది. జేఎన్‌టీయూ వర్సిటీ కోర్సుల్లోంచి బీబీఏ కోర్సును రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. విద్యార్థులకు బోధించేందుకు లెక్చరర్లు లేని కారణంగా బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (బీబీఏ) కోర్సును రద్దు చేస్తున్నట్టు వర్సిటీ యాజమాన్యం ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ‘దోస్త్’ పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తీసివేయాలని ఉన్నత విద్యా మండలిని జేఎన్టీయూ కోరింది.దేశంలోనే మొట్టమొదటి టెక్నాలజీ యూనివర్సిటీగా పేరొందింది యూనివర్సిటీ హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటి. అంతటి ప్రతిష్టాత్మక జేఎన్టీయూను సమస్యలు వీడటం లేదు. ముఖ్యంగా ప్రొఫెసర్ల కొరత ఈ వర్సిటీని పట్టిపీడిస్తోంది. మూడేళ్ల, క్రితం కొత్తగా ప్రవేశ పెట్టిన బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్ మెంట్ (బీబీఏ) కోర్సు బోధించేందుకు అధ్యాపకులు అందుబాటులో లేకపోవడంతో ఈ కోర్సును జేఎన్టీయూ రద్దు చేస్తున్నట్టు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ ‘దోస్త్’ పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తొలగించాలని ఉన్నత విద్యా మండలిని కోరింది.మేనేజ్ మెంట్ కోర్సుల్లో భాగంగా మార్కెటింగ్, ఫైనాన్స్, మానవ వనరుల నిర్వహణ, ప్రొడక్షన్, ఆపరేషన్‌లో భాగంగా మూడేళ్ల క్రితం బీబీఏ కోర్సును జేఎన్టీయూ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఒక్కో కోర్సులో 60 మందికి ప్రవేశం కల్పించారు. జేఎన్టీయూలో బీబీఏ కోర్సు పూర్తి చేస్తే క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు ఎంబీఏ చదివేందుకు అవకాశాలు ఈజీగా లభించే అవకాశాలు ఉండడంతో ఈ కోర్సుకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో భారీ సంఖ్యలో విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరారు. అయితే, తాజాగా ఈ కోర్సు బోధించే లెక్చరర్లు రిటైర్ కావడంతో



వర్సిటీలో స్టాఫ్ కొరత ఏర్పడినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యామండలి నిబంధనల మేరకు.. వర్సిటీలో బీబీఏ కోర్సును భోదించేందుకు రెగ్యులర్ లెక్చరర్లు లేకపోవడంతో కోర్సును రద్దు చేయాల్సి వచ్చిందని వర్సిటీ అధికారులు చెబుతున్నారు.అయితే యూనివర్సిటీ అధికారుల నిర్ణయంపై విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. టీచింగ్ స్టాఫ్ రిక్రైర్‌మెంట్ పై సరైన అవగాహన లేకుండా కోర్సును ప్రవేశపెట్టమే కాకుండా.. ఇప్పుడు అంతే అనాలోచితంగా కోర్సును రద్దు చేస్తున్నారని మండిపడుతున్నారు. నార్త్, సౌత్ ఇండియాలో బీబీఏ కోర్సు ఫుల్ డిమాండ్ ఉందని.. అలాంటి కోర్సును తొలగించడమేంటని ప్రశ్నిస్తున్నారు. బీబీఏ కోర్సులను భోదించే లెక్చరర్లు రిక్రూట్ చేసుకోవాలని.. కోర్సును తొలగించకుండా కొనసాగించాలని విద్యార్థి సంఘ నాయకులు అంటున్నారు.

# ఆపరేషన్ దుర్గం చెరువు ఎప్పుడు

**హైదరాబాద్ :** ఎన్ని రకాల విమర్శలు వచ్చినా.. ఎన్ని రకాల ఆరోపణలు వినిపించినా.. ఆక్రమణ తొలగింపు విషయంలో హైడ్రా ఏ మాత్రం వెనకడుగు వేయడం లేదు. పైగా మరింత దూకుడుగా వ్యవహరిస్తోంది.ఇటీవల హైదరాబాదులో హైడ్రా కు ఏకంగా పోలీస్ స్టేషన్ కూడా నిర్మించారు. దానిని తెలంగాణ ముఖ్యమంత్రి ప్రారంభించారు. హైడ్రాకు వాహనాలు కూడా సమకూర్చారు. అధికారులను కూడా నియమించారు. బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో హైడ్రా మరింత వేగంగా అడుగులు వేస్తోంది. అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతోంది. ఆక్రమణలను ఎక్కడికక్కడ తొలగిస్తోంది. కోర్టు కేసులు ఎదురు కాకుండా.. న్యాయమూర్తులు ఎదుట తలవంచుకోకుండా.. అన్ని డాక్యుమెంట్స్ పరిశీలించి.. అని ఆధారాలను చూసుకొని ధైర్యంగా అడుగులు వేస్తోంది.. ఆక్రమణలను మొహమాటం లేకుండా తొలగిస్తోంది. ఇక ఇటీవలి కాలంలో హైడ్రా చేపట్టిన పనులు హైదరాబాద్ నగరవాసుల్లో హర్షాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా బడా బాబుల ఆక్రమాలను హైడ్రా బయటపెట్టింది. ఆక్రమణలను తొలగించింది. జూబ్లీహిల్స్ నుంచి మొదలు పెడితే అమీన్పూర్ చెరువు వరకు హైడ్రా చేపట్టిన ప్రతి ఆపరేషన్ ప్రజల మనసులను చూరగొంటున్నది. ఏకంగా హైడ్రా బాస్ రంగనాథ్ సింగం అయిపోయారు. హైదరాబాద్ ప్రజల గుండెల్లో సూపర్ కాప్ గా వెలుగొందుతున్నారు.ఇక తాజాగా హైడ్రా అధిపతి రంగనాథ్ పర్యటించారు. ముఖ్యంగా హైదరాబాదులోని నాలాలలో వరద నీరు ప్రవహించే తీరును పరిశీలించారు.. ప్రధానంగా ఐటీ పరిశ్రమ నెలకొన్న మాదాపూర్ ప్రాంతంలో రంగనాథ్ పర్యటించడం సంచలనగా మారింది.. మాదాపూర్ లోని నెక్టార్ గార్డెన్స్ లో ఆన నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రంగనాథ్ అధికారులకు సూచించారు. ఇటీవల ఈ ప్రాంత ప్రజలు రంగనాథ్ ని కలిసి వర్షాకాలంలో తాము ఎదుర్కొంటున్న



ఇబ్బందులను వివరించారు..” వర్షం కురిస్తే చాలు నడుములోతు నీళ్లు మా కాలనీలలో నిల్వ ఉంటున్నాయి. చాలా రోజులపాటు ఆ నీరు కిందికి వెళ్లడం లేదు. ఆ సమయంలో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాం. ఆ సమస్యకు మీరే పరిష్కార మార్గం చూపించాలని” ఆయా కాలనీలవాసులు రంగనాథ్ దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు.. దీంతో రంగనాథ్ మాదాపూర్ ప్రాంతానికి వెళ్లారు. ముఖ్యంగా దుర్గం చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. వచ్చేనీరు, వెళ్లే నీరు మొత్తాన్ని అధ్యయనం చేశారు.. వరద కాలువలను విస్తరించాలని.. వర్షాకాలంలో వరదను కొంచెం తగ్గిస్తే ముప్పు తగ్గించడానికి ఏమైనా అవకాశం ఉంటుందా అని అధికారులతో చర్చించారు. ఇక దుర్గం చెరువు కింది భాగంలో ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఒక నిర్ణయానికి వచ్చారు. అన్నింటికంటే ముఖ్యంగా వరద కాలువకు ఏర్పడుతున్న ఆటంకాలను ఆయన దగ్గరుండి పరిశీలించారు.. దుర్గం చెరువులో ఇన్ ఆర్బిట్ మాల్ వైపు మట్టి పోయడంపై ఆయన అధికారులతో చర్చించారు. మట్టి అలా ఎలా పోస్తారు అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.. ఈ మట్టి పోసిన వ్యక్తులు ఎవరు? అలా ఎందుకు చేశారు? దానివల్ల ఎదురవుతున్న సమస్యలు ఏమిటి? అనే ప్రశ్నలను సంబంధిత అధికారులకు రంగనాథ్ సంధించినట్టు తెలుస్తోంది.గతంలో అధికారంలో ఉన్న పార్టీ నాయకులు దుర్గం చెరువు ప్రాంతంలో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలను ఫ్లాట్లుగా చేసి విక్రయించారని విమర్శిస్తున్నారు. ఇవే విషయాలను ఇటీవల కాలంలో రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. అందువల్లే ఆయన దుర్గం చెరువు ప్రాంతాన్ని సందర్శించినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నాయకులకు దగ్గరగా ఉన్న వ్యక్తులు దుర్గం చెరువును ఆక్రమించారని.. ప్లాట్లు చేసి విక్రయించారని ఆ పరిసర ప్రాంతాల ప్రజలు పకడ్బందీ ఆధారాలతో రంగనాథ్ ను కలిశారని తెలుస్తోంది. అయితే ఆ వివరాలను సరిపోల్చుకోవడానికే రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించారని.. త్వరలోనే చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. ఒకవేళ ఇదే గనుక జరిగితే దుర్గం చెరువు ఆక్రమణలు దాదాపుగా తొలిగిపోతాయని స్థానికులు అంటున్నారు. అంతేకాదు వర్షాకాలంలో తమకు వరద సమస్య కూడా తగ్గిపోతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి రంగనాథ్ దుర్గం చెరువు విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాల్సి ఉంది.

## విద్యార్థులకు కొత్త బస్ పాసులు :



**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.** శృంగవరపుకోట డిపో లో 2025- 26 సంవత్సరానికి విద్యార్థులకు కొత్త బస్సు పాసులు జూన్ 14 వ తేది నుండి జారీ చేయబడునని డిపో మేనేజర్ శ్రీ కె. రమేష్ ప్రకటించారు. అర్హత కలిగిన విద్యార్థులకు ఉచిత పాసులు మిగిలిన వారికి రాయితీ పై పాసులు జారీ చేయబడును. కావలసిన వారు వారి యొక్క అప్లికేషన్లను నెట్ కేంద్రాలలో ఆన్లైన్ చేయించుకొని 14 వ తేది నుండి ఎస్. కోట బస్టేషన్ నందు వున్న పాసుల కౌంటర్ నందు సమర్పించి అన్నిరకాల బస్ పాస్ లు పొందవచ్చును. కావున శృంగవరపుకోట పరిసర ప్రాంత విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించు కోవలసినదిగా డిపో మేనేజర్ గారు తెలియచేశారు. కావున 12 మరియు 13 తేదీ కొత్త పాసులు జారీ చేయబడవు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు లలో ప్రయాణించి డిపో అభివృద్ధి కి దోహద పడవలసినదిగా కోరారు.

## వెల్దుర్తి 3 వ సచివాలయంలో 8వ అంగన్వాడీ సెంటర్లో చివరి రోజు కిషోరా వికాసం బాలికల ప్రోగ్రాం







**(ప్రజా జ్యోతి రిపోర్టర్ )** 11-6-2025 కిషోర్ ప్రోగ్రాం మే 2 నుంచి జూన్ 10 వరకు ఈ ప్రోగ్రాం చేస్తారు ఈ ప్రోగ్రాం షెడ్యూల్ ప్రకారం సెంటర్లలో కిషోరా బాలికల ప్రోగ్రాం చేస్తారు ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం వేసవికాలంలో బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు బాలికలు అందవలసిన విటమిన్స్ పోషక ఆహారాలు తెలియజేయడం దీని ముఖ్య ఉద్దేశం వెల్దుర్తి ప్రాజెక్టు లో ప్రతి అంగన్వాడి సెంటర్ లో ఈ ప్రోగ్రాం నిర్వహించారు కిషోర్ ఆ వికాస బాలికలకు యోగ విన్యాసాల గురించి వాటి వల్ల వచ్చే వికాస బాలికలకు తెలియజేసి ఉన్నారు ఈ ప్రోగ్రామ్ లో పాల్గొన్న అధికారులు ఐసిడిఎస్ లుక్ సార్ గారు సూపర్వైజర్ సిడిపూర్ మేడం సరస్వతి బడి పిలుస్తుంది కార్యక్రమం చేపట్టినారు ప్రతి అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కొత్త పిల్లల్ని బడికి చేర్చడం దినచర్యలో భాగంగా తీసుకోవాలి పిల్లల తల్లులకు పోషకాహార విటమిన్ ల గురించి వారికి క్లుప్తంగా తెలియజేయాలి ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రేణుక కిషోర్ ఆ వికాస బాలికలు చిన్నపిల్లల చిన్నపిల్లలు మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కేసీఆర్‌పై ప్రశ్నల వర్షం

**హైదరాబాద్:** బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

**ఆనకట్టల నిర్మాణంపై నిర్ణయం ఎవరిది.. ప్రశ్నించిన కమిషన్**

విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే ఆనకట్టల నిర్మాణం జరిగిందని కేసీఆర్ బదులిచ్చారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం జరిగిందని.. అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు.

కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు.

# కడప ప్రొద్దుటూరు ఎంఈఓ లను సస్పెండ్ చేయాలి

**డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు కు యుటిఎఫ్ వినతి**



**బద్వేల్ జూన్ 11 (ప్రజా జ్యోతి న్యూస్)** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ బదిలీలలో ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించవలసిన స్థానాల కంటే అధికంగా కేటాయించి, బదిలీల చట్టం-2025ను ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా వ్యవహరించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులు గంగిరెడ్డి, సావిత్రమ్మలను సస్పెండ్ చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు డిమాండ్ చేశారు. కడపలోని స్కౌట్ హాలు నందు విద్యాశాఖ నిర్వహిస్తున్న బదిలీల్లో ఎంఈఓలు వ్యవహరించిన తీరు వల్ల ఉపాధ్యాయులకు జరిగిన తీవ్ర నష్టాన్ని వివరిస్తూ బుధవారం ఉదయం కలెక్టరేట్లో జిల్లా రెవిన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బదిలీల చట్టం-2025 ప్రకారం ప్రిఫరెన్షియల్ కేటగిరికి ఒక పాఠశాలలో 40 శాతానికి మించి పోస్టులు కేటాయించకూడదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ కడప మరియు ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారులు చట్టాన్ని బేఖాతారు చేస్తూ ప్రిఫరెన్షియల్ కేటగిరీకి ఇష్టారాజ్యంగా పోస్టులు కేటాయించారన్నారు. మంగళవారం చేపట్టిన మాన్యువల్ కౌన్సిలింగ్ నందు కడప, ప్రొద్దుటూరు మండలాల పరిధిలో నిబంధనల కంటే ఎక్కువ పోస్టులను ప్రిఫరెన్షియల్ కేటగిరీలో చూపించి జనరల్ కేటగిరిలో ఉన్నవారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. మండల విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు పదిమంది జనరల్ కేటగిరి ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతోపాటు మధ్య రాత్రి 1:30 వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిలిచిపోయి ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురయ్యారన్నారు. అధికారులు జరిగిన తప్పును గుర్తించి, కౌన్సిలింగ్ ను రద్దుచేసి తిరిగి కౌన్సిలింగ్ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, తప్పును సరి చేయకుండా అర్ధ రాత్రి తర్వాత బదిలీల ప్రక్రియను కొనసాగించడం వల్ల ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి బదిలీల చట్టాన్ని ఉల్లంఘించిన కడప, ప్రొద్దుటూరు మండల విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన ఉపాధ్యాయులకు తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు జరిగిన నష్టాన్ని రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ తోపాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుక వెళుతున్నట్లు వారు వివరించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయకపోతే యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్ లు పాల్గొన్నారు.

**ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర ఎక్సైజ్ సిబ్బంది ఉమ్మడి దాడులు ..**

**పాతపట్నం జూన్ 10, ప్రజా జ్యోతి న్యూస్బీ** ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో జరుగుతున్న నాటు సారా తయారీ, అమ్మకాల పై శ్రీకాకుళం ప్రొహిబిషన్,ఎక్సైజ్ డిప్యూటీ కమీషనరు





డి. శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్రా రావు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఆఫీసర్ సి. హెచ్.తిరుపతి నాయుడు ఒడిశా రాష్ట్ర గంజాం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్లు సంయుక్తముగా మంగళవారం నాడు దాడులు నిర్వహించారు. ఆంధ్రా లోని మెళియాపుట్టి, కొత్తూరు మండలాలలో ఆంధ్ర-ఒడిశా బోర్డర్ నందు ఉన్న ఒడిశా గ్రామమైన సింగిపూర్ గ్రామముపై ఒడిశా రాష్ట్ర గజపతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఎక్సైజ్ ప్రదీప్ కుమార్ సాహు ఆధ్వర్యములో, శ్రీకాకుళం టెక్కలి, పాతపట్నం, కొత్తూరు స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లుసిబ్బంది,, పాతపట్నం మొబైలు పార్టీ లతో కలిసి ఒడిశా రాష్ట్ర గజపతి జిల్లా పర్లాఖిమిడి, కాశీనగర్, సదరన్ రేంజ్, పర్లాఖిముండీ ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది కలిసి సంయుక్తముగా దాడులు జరిపి సుమారు 2600 లీటర్ల పులిసిన బెల్లపు వూటను ధ్వంసం చేసి, 200 లీటర్ల నాటు సారాయిని స్వాధీనము చేసుకోని కేసులు నమోదు చేయడమైనది.

## ముమ్మరంగా అమ్మవారి పండుగకు ఏర్పాట్లు

**మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వాహణ**

**పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు**



**పొందూరు ప్రజా జ్యోతి న్యూస్ :** ఉత్తరాంధ్ర ప్రజలకు చల్లని వరం కోర్కెలు తీర్చే కొంగు బంగారు తల్లి శ్రీ పొందూరు పైడితల్లి అమ్మవారి పండుగకు పండుగ కమిటీ సభ్యులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. 15 ఏళ్ల క్రిందట చేపట్టిన ఈ పండుగను ఈ ఏడాది నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ మేరకు గత మూడు నెలలుగా వివిధ కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ అమ్మవార్లకు చల్లదనం చేసే కార్యక్రమం నుండి అమ్మవారిని గ్రామ పులిమేర నుండి గ్రామంలోకి తీసుకురావడం విరాళాలు సేకరణ పండుగ నిర్వాహణకు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో గుర్తుండిపోయేలా చేసేందుకు విస్తృతస్థాయిలో విరాళాలు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి విరాళాలను సేకరించారు. ఈ నెల 16,17,18 తేదీలలో పండుగ జరగనున్న నేపథ్యంలో పండుగను దిగ్విజయంగా నిర్వహించేందుకు గాను బుధవారం నాడు పొందూరు మండల కేంద్రంలో వెలసియున్న పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పండుగ కమిటీ సభ్యులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో భాగంగా చేయవలసిన పనులు పలు అంశాలపై చర్చించారు. 15 ఏళ్ల తర్వాత నిర్వహిస్తున్న పండుగ కావడంతో పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామంలో పలు చోట్ల విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరిస్తున్నారు. త్రాగునీరు , పారిశుద్ధ్యం విద్యుత్ ,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నారు. ఆద్యాత్మిక తో పాటు వినోదాన్ని అందించేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాట్లతో పాటు అన్ని రకాల ఏర్పాట్ల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో జామి వెంకట రమణ , చిగిలపల్లి రామ్మోహన్ అనకాపల్లి శ్రీనివాస రావు , అనకాపల్లి శివ కుమార్ గుడ్ల మోహన్ ,కోరుకొండ విజయకుమార్ బాడాన శేషగిరి , ఈ. ఓ మోహన్ బాబు గుంటుకు రాము కాలే పు శ్రీనివాస రావు ( కె.వీ ఆర్ ) ,కోరుకొండ రాజశేఖర్ , రాయిపిల్లి రాంబాబు యర్రా సతీష్ కాకర్ల సాయి బొడ్డేపల్లి జనార్ధన్ , అనెం పాపారావు దండా మురళీ ,దండా రవి, మాసాడ భోగిరాజు గిడిజాల భాస్కర రావు ,మల్లిక భుజంగ రావు ,అనకాపల్లి చిన్న ,మణ్యాన వెంకట రావు ,గుడ్ల సాయి రాజు అనకాపల్లి భవాని ,పసుపు రెడ్డి శ్రీనివాస రావు, కనకల జన ,తదితర పండుగ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే ముప్పిడి





**తాళ్లపూడి, జూన్11,ప్రజా జ్యోతి న్యూస్** రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం తాళ్లపూడి మండలం పైడిమెట్ట ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు రైతాంగానికి ఈ సీజన్ కు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సాగునీటిని అందించే కార్యక్రమంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా భావిస్తూ, ప్రభుత్వం ముందు కెళుతుందన్నారు. గత ప్రభుత్వ హయంలో కాలువలలో పూడిక తీత పనులకు తగిన మరమ్మత్తులు చెయ్యకపోవడం వల్ల శివారు భూములు వరకు సాగునీరు అందించే క్రమంలో ఇబ్బందులు ఎదురైన విషయాన్ని ప్రస్తావించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కాలువలో పూడికలు తీసి రైతులకు ఇబ్బంది పడకుండా నీరు అందించడమే ప్రధాన ధ్యేయమన్నారు. రానున్న రోజుల్లో సాగు చేసే ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు చేపడతామన్నారు. అదే విధంగా రైతులు పండించిన పంటను పొలాల నుండి ట్రాన్స్ పోర్ట్ చేసుకొనుటకు సరైన రోడ్లు లేని కారణంగా పుంత రోడ్లను కూడా కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో నూతనంగా నిర్మించిన పలు సిమెంట్ రోడ్లు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం ఈ ప్రారంభోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పైడిమెట్ట గ్రామంలో డ్రైనేజీ మరియు నీటి సమస్యపై పలువురు మహిళలు ఎమ్మెల్యే వద్దకు సమస్య తీసుకురాగా వెంటనే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరిష్కరించవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆర్డీవో రాణిసుస్మితా , పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్లపూడి శ్రీరామచంద్రమూర్తి, ఉప అధ్యక్షులు గన్నిన సత్తిబాబు, ఇరిగేషన్ శాఖ డి. ఈ. గురవయ్య ఏ.ఈ. సురేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు

## పల్లా కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ కమీషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్





**కొవ్వూరు/తాళ్లపూడి,జూన్11, ప్రజా జ్యోతి న్యూస్** టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం ఇటీవల మరణించడం జరిగింది. విశాఖపట్నంలోని పల్లా నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ మరియు తనయుడు కొత్తపల్లి ఆశిష్ లాల్ అనంతరం వైసిపి ప్రభుత్వంలో వేధింపులకు చిత్రహింసలకు గురికాబడి మరణించిన దళిత డాక్టర్ సుధాకర్ కుటుంబ సభ్యులను నివాసంలో పరామర్శించి వారి కుటుంబానికి తగు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎస్సి కమిషన్ చైర్మన్ మాజీ మంత్రి కె. ఎస్. జవహర్ హామీ ఇచ్చారు.ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు

# నిర్మాణాలు పూర్తవకుండా అడ్మిషన్లు చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయాలి

**కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ , విధుల్లో అలసత్వం వహిస్తున్న డీఈవో**

**మాణిక్యాలనాయుడు సస్పెండ్ చేయాలి ఎస్ఎఫ్ఐ..**



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** నిర్మాణాలను పూర్తి అవకుండా అడ్మిషన్లు చేస్తున్న ప్రదీప్ నగర్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల ను సీజ్ చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ విజయనగరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు డి రాము సిహెచ్ వెంకటేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ విద్య బలోపేతం చేయడం మానేసి కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. రేపటి నుండి విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నా శ్రీ చైతన్య పాఠశాల నిర్మాణ దశలోనే ఉంది అని అయినా సరే పాఠశాల యాజమాన్యం అడ్మిషన్స్ నిర్వహిస్తూ పుస్తకాల వ్యాపారం కూడా చేస్తుందని విమర్శించారు పాఠశాలలో కరెంట్ వైర్లు ఓపెన్ గానే ఉన్నాయని రేపు విద్యార్థులు వచ్చి వారికి ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అని దుయ్యబట్టారు. లిఫ్ట్ కూడా నిర్మాణ దశలో ఉందని వారిలో పిల్లలు పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. దానితో పాటు వాటర్ సదుపాయం కూడా లేదని తెలిపారు. పాఠశాల మొత్తం బయట పెద్ద ఇంద్రభవనం లా ఉన్న సరే లోపల మాత్రం మొత్తం డొల్ల లానే ఉందని తెలిపారు. కనీసం ఆసరా కోసం వేసినా కర్రలు కూడా బిల్డింగ్ కి కట్టి అలా ఉందని విమర్శించారు. పాఠశాలలో పుస్తకాల వ్యాపారం యథేచ్ఛగా ఉందని విమర్శించారు. దీనిని అడ్డుకోవాల్సిన డిఇఓ మణిక్యాలనాయుడు కనీసం స్పందన లేకుండా ఉన్నారని విమర్శించారు. ఇప్పటిక్ జిల్లాలో 10 చోట్ల పుస్తకాలు అమ్మకాన్ని ఆధ్వర్యంలో పట్టుకుంటే ఒక్క చోట కూడా చర్యలు తీసుకునే పరిస్థితి లేదని విమర్శించారు. అంటే కార్పొరేట్ యజమాన్యాలకి కొమ్ము కాస్తున్నారని తెలిపారు. ఇటువంటి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ , అవినీతి చర్యలకు పాల్పడుతున్న మణిక్యాలనాయుడు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ అంబెడ్కర్ గారు స్పందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడే విధంగా నిర్మాణాలు పూర్తి అవ్వకుండా అడ్మిషన్స్ చేసి తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల నిర్వహణను అడ్డుకోవాలని కోరారు. నిర్మాణాలు పూర్తి అయిన తరువాతే తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు నష్టం చేసే విధంగా పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని దానికి జిల్లా విద్యా శాఖాధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. పాఠశాల ఎదుట పుస్తకాలతో నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వ్. చినబాబు జ్.రవి కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి ప్.రమేష్ ఎ.వంశీ శిరీష మరియు నాయకులు యర్రమ్మ గుణ , మురళి తదితరులు పాల్గొన్నారు.

## రద్దు చేసిన జర్నలిస్టు చట్టాలను పునరుద్ధించాలి.



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** శృంగవరపుకోట. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన రెండు జర్నలిస్టు చట్టాలను తిరిగి పునర్దించాలని ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం శృంగవరపుకోట తాసిల్దార్ శ్రీనివాసరావుకి 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు గనివాడ బాపు నాయుడు, శ్రీను, ధర్మ, నానాజీ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన కార్మిక చట్టాలలో వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన 1955, వేతన చెల్లింపు చట్టం, 1958 వర్కింగ్ జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలు కాపాడేందుకు, వేతనాల చెల్లింపుకు, ఇతర సదుపాయాలకు, వేతన బోర్డుల ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై ఈ చట్టాలు వర్కింగ్ జర్నలిస్టులకు ఎంతగానో తోడ్పడతాయని. ఈ చట్టాల రద్దు వల్ల జర్నలిస్టుల వృత్తి ప్రమాణాలకు విఘాతం కలగడంతో పాటు వేతన చెల్లింపులకు సంబంధించిన అంశాలు వస్తావనకు రాకుండా పోతాయని ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టులు యాజమాన్యాల నుంచి చట్టబద్ధమైన రక్షణ లేకపోవడంతో అనేక సమస్యలను జర్నలిస్టులు ఎదుర్కొంటున్నారని. ఈ పరిస్థితులన్నింటినీ దృష్టిలో పెట్టుకొని వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఉన్న ఈ రెండు చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని మొత్తం మీడియాను ఒకే చట్ట పరిధిలోకి తెచ్చే విధంగా సరికొత్త చట్టాలు రూపొందించాల్సింది పోయి ఉన్న చట్టాలను రద్దు చేయడం ఎంత మాత్రం సరైన కాదని ఫెడరేషన్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, శంకర్, కాకి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఏడాది పాలనలో అభివృద్ధి పథంలో పయనిస్తున్న గుంతకల్లు నియోజకవర్గం


ఏ జి పి హేమాద్రి

**గుంతకల్లు జూన్ 11 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా 45 రోజుల్లోనే గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నేటితో ఏడాది పూర్తి అయ్యిందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఏడాది పాలనలో గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుం దని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు (ఏ జి పి) ఎన్. హేమాద్రి తెలియజేస్తూ ఈ సందర్భంగా శుభ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు,వారి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామికి, గుమ్మనూరు శ్రీనివాసులకి, ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ జి పి హేమాద్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పాలనలోనే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారని, సీఎంఆర్ఎఫ్ ఫండ్స్ కింద నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పార్టీలకు అతీతం గా బాధ్యతలకు పంపిణీ చేశారని,అలాగే కూటమి అధికారం చేపడితేనే వృద్ధులకు, వితంతువులకు 4000 రూపాయలు పించను అందించారని,వికలాంగులకు కూడా పింఛను పెంచారని, ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలు చేశారని,డీఎస్సీ అమలు చేశారని ,అలాగే నేటితో ఏడాది అవుతున్న శుభ సందర్భంగా బడికి వెళుతున్న ప్రతి ఒక్కరికి ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం 15000 రూపాయలు తల్లుల ఖాతాలో నేడు జమ చేయడం జరుగుతుందని, అలాగే ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం కూడా అమలు అవుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు కచ్చితంగా అమలు చేస్తారని అలాగే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రతి టిడిపి ,బిజెపి ,జనసేన , నాయకులు కార్యకర్తలను కలుపుకొని గుంతకల్లు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తూ, ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబం నియోజకవర్గం ప్రజలకు అండగా ఉంటుందని ఏ



జి పి హేమాద్రి తెలిపారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన రేవాడ సత్యనారాయణ (డాక్టర్ బాబు )కుమార్తె రజస్వల (మెచ్యూర్ ఫంక్షన్ ) వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదిస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరావు జువ్వల దొరబాబు పోకనాడి వెంకటేశ్వరరావు యాళ్ల యేసు జువ్వల ముసలయ్య తోట భాష్కరరావు రాపా అప్పన్న మరియు ముఖ్యమైన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గోకులం పశువుల షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,

గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు జూన్ 11 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు మండలంలోని దోసలుడికి గ్రామం నందు నూతనంగా నిర్మించిన గోకులం పశువుల షెడ్లను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గ్రామాలలో రైతులు పశువులు పెంపకం వుండే వారికి ప్రభుత్వం తరపున ఈ గోకులం షెడ్లను నిర్మించి ఇవ్వడం జరిగింది అని, దోసలుడికి గ్రామం లో 4లక్షల 60,000 వేల రూపాయల వ్యయంతో రెండు షెడ్లను నిర్మించడం జరిగింది అని, ఇంకా కూడా తదుపరి విడత లో మరి కొంతమంది అర్హులైన రైతన్నలకు షెడ్లు నిర్మించుకునే దానికి అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరం




**ఆమదాలవలస ,ప్రజా జ్యోతిన్యూస్ :**శంకర్ కంటి ఆసుపత్రి శ్రీకాకుళం వారిచే ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న న్యూ కంపెనీ పబ్లిక్ స్కూల్ లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ బీవీ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ అనురాధ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ,పలు సూచనలు సలహాలు అందజేశారు. సుమారుగా 50 మంది రోగులను కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన పేషెంట్లను శ్రీకాకుళం హాస్పిటల్ కి రిఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి వి ఎన్ మూర్తి, హాస్పిటల్ కోఆర్డినేటర్ కే సోమేశ్వరరావు ,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఇంటింటికి నీరు రాక తీవ్ర అవస్థలు

- ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు
- రెండు రోజులుగా తప్పని తిప్పలు
- బావి బోర్ల నీళ్లతోనే అవసరాలు తీర్చుకొంటున్న స్థానికులు





**కంచికచర్ల, జూన్ 11 (ప్రజాజ్యోతి)** పేరకలపాడు గ్రామంలో హరిజనవాడ ఎస్సీ మాల మాదిగ కాలనీలో గడిచిన రెండు రోజులగా నీటికోసం అష్టకష్టాలు పడుతున్నారు.గత పక్షం రోజులుగా పరిస్థితి మరీ దారుణంగా మారిందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నీటి ఎద్దడిని నిరసిస్తూ బుధవారం మహిళలు ఖాళీ బిందెలతో గ్రామంలోని రోడ్డుపై నిరసన తెలిపారు. స్థానిక సచివాలయంలో కాలనీ ప్రజలు డిజిటల్ అసిస్టెంట్ దుర్గ భవానికి సమస్య విన్నవించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 400 వరకు ఇండ్లు ఉన్నాయని, ఓ కాలనీలోనే ఇటువంటి పరిస్థితి నెలకొని 200 ఇండ్లకు నీటి సమస్య నెలకొందని వారంటున్నారు. బోర్ల ద్వారా మరియు బావుల నుంచి నీటిని తోడుకొని అవసరాలు తీర్చుకొంటున్నట్టు తెలిపారు.తాగునీటి కోసం జనం అవస్థలుపడే వాతావరణం ఉంటే ఇక ముందు ముందు ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఉదయం లేవగానే బోర్ల వద్ద పడిగాపులు కాస్తామన్నారు అధికారులు స్పందించి మా కాలనీలకు వెంటనే నీరు వచ్చేలా పరిష్కార మార్గం చూపాలని కోరారు.

# భార్యను హత్య చేసిన కేసులో భర్త అరెస్ట్




**బాపట్ల జూన్ 11 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల మండలం చెరువు గ్రామంలోని ఆనంద్ నగర్ కాలనీలో పెట్రోల్ పోసి భార్యను హత్య చేసిన కేసులో నిందితుడిని బాపట్ల రూరల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను బాపట్ల డీఎస్పీ గజ్జల రామాంజనేయులు బుధవారం బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కేసు వివరాలలోకి వెళితే మృతురాలు దూసరి సుభాషిణి (27), నిందితుడు దూసరి హరీష్ దాసు (35) భార్య భర్తలు. వీరిక వివాహం జరిగి 12 సంవత్సరాలు అవుతుంది. హరీష్ ఇటీవల తన భార్యపై అనుమానంతో తరచూ గొడవపడేవాడు. ది:08.06.2025 రాత్రి వీరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కుటుంబ సభ్యులు వీరి మధ్య సైక్యత కురిచేందుకు ప్రయత్నం చేశారు. ఆమెపై విపరీతమైన అనుమానం ద్వేషం పెంచుకున్న హరీష్ ఆమెను ఎలాగైనా చంపాలని నిశ్చయించుకున్నాడు. తర్వాతి రోజు మధ్యాహ్నం సమయంలో ఇంటిలో ఒంటరిగా ఉన్న తన భార్యపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆమె కేకలను విని విరిగి పొరుగువారు మంటలు ఆర్పడానికి ప్రయత్నిస్తే వారి పై కూడా పెట్రోల్ పోసి నిప్పు అంటిస్తానని బెదిరించడంతో ఎవరు ముందుకు రాలేదు. చుట్టుపక్కల వారు అందరూ వస్తుండడంతో అతడు అక్కడ నుండి పారిపోయినాడు. తీవ్ర గాయాలైన ఆమెను మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఈ దారుణ ఘటనను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తీవ్రంగా పరిగణించారు. కేసును వేగంగా ఛేదించేందుకు బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు నేతృత్వంలో రూరల్ సీఐ శ్రీనివాసరావు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా, సేకరించిన భౌతిక సాక్షాదారాలను విశ్లేషించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని దూసరి హరీష్ ఏ దాసు (35) నేరం చేసినట్లు నిర్ధారించుకొని 11.06.2025 బుధవారం సాయంత్రం 5.30 గంటల వికు బాపట్ల పట్టణంలోని కమ్మ కళ్యాణ మండపం సమీపంలో అతడిని బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అరెస్టు చేశారు. కేసు ఛేదనలో విశిష్ట కృషి చేసిన బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాసులు, రూరల్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు. న్యాయస్థానంలో నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు

# వెల్దుర్తి మండలం రామళ్లకోట గ్రామం కిషోర్ బాలికల వికాసం చివరి రోజు



**(ప్రజా జ్యోతి రిపోర్టర్) 11.06.2025** కిషోర వికాస బాలికల వేసవికాలం ప్రోగ్రాం సందర్భంగా రామళ్లకోట నాలుగు అంగన్వాడి సెంటర్లు కలిపి సూపర్వైజర్ శ్రీదేవి మేడం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగించారు. కిషోరిక్వాస బాలికలకు ధైర్యంగా ఉండాలి చిన్న వయసులో పెళ్లి చేయడం వలన చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది కనీసం 18 సంవత్సరాలు వచ్చిన తరువాతనే పెళ్లి చేయాలి చిన్న వయసులో ఎక్కడైనా పెళ్లి చేస్తే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి చెప్పవలసిందిగా కోరడమైనది లి కిశోర వికాస బాలికలకు దేశంలో లైంగిక వేధింపుల గురి కాకుండా ప్రభుత్వం ఫోక్సో చట్టం అమలులోకి తెచ్చింది ప్రతి ఒక్కరూ ఫోక్సో చట్టం గురించి తెలుసుకోవాలి ఉన్నత చదువులు చదవడం వలన ప్రతి ఉద్యోగానికి పోటీపడి ఉద్యోగ అవకాశాలు కలిగించుకోవచ్చు స్త్రీలు పురుషులు అనే భేదం లేకుండా పతి పరిశ్రమల్లో స్వయం ఉపాధి కల్పించుకోవచ్చు ప్రతి దాంట్లో సమాన హక్కుగా తెలుసుకోవాలి కిషోర్ వికాస బాలికలకు సూపర్వైజర్ ఏ శ్రీదేవి మేడం తెలపడమైనది తెలియజేసినాడు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అంగన్వాడీ టీచర్స్ కిషోర్ వికాస బాలికలు మొదలగు వారు పాల్గొన్నారు

## పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలి



**గుంతకల్లు జూన్ 11 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం "పాత్రికేయుల సంక్షేమ సంఘం" మరియు ఆధ్వర్యంలో ఉమ్మడిగా ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ భూషణ్ కు వినతి పత్రం అందజేశారు. "డిమాండ్స్ డే"ను పాటిస్తూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పాత్రికేయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు (సాక్షి )పూజారి శ్రీనివాసులు, కార్యదర్శి ( ప్రజాశక్తి) బాపురం వెంకటేశ్వర్లు కోశాధికారి(ఐ న్యూస్ ) షేక్ దాదా పీరాన్, తిమ్మప్ప, సాక్షి టీవీ,రమేష్ రెడ్డి, టీవీ-9,జానకి రాముడు శివారెడ్డి, టీవీ-5,అలీ భాష, 99 టీవీ-,రామాంజనే యులు ,వార్త, రమేష్ ఆంధ్రజ్యోతి రామచంద్ర ఆంధ్రప్రభ అక్షర టైమ్స్ షేక్ మొహమ్మద్ రఫీబాబురావు ఆంధ్రప్రభ ఆనందరాజు ,ప్రజాతేజం విలేకరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం అపహాస్యం

అక్రమ అరెస్టులతో మీడియా గొంతు నొక్కలేరు

చట్టానికి అతీతంగా కేవలం ప్రతిపక్ష పార్టీల నేతలనే టార్గెట్

వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షులు వై రాజశేఖర్ రెడ్డి



**గుంతకల్లు జూన్ 11 (ప్రజా జ్యోతి):** పట్టణంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఐటీ జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే మీడియా గొంతు నొక్కడం దారుణం అన్నారు .ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇలా ప్రశ్నించే మీడియా గొంతు నొక్కడం దారుణం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయ్యింది ఒక్క హామీ అమలుచెయ్యలేదు కనీసం రైతులకు మద్దతు ధర లేదు ఏటా ఇస్తాం అన్న ఇరవైవేల రూపాయల ఊసే లేదు.అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అట్టడుగు న జీఎస్టీ వృద్ధిరేటు మైనస్ ఈ సంవత్సర కాలంగా కొనసాగు తుంది.అప్పులు ఏకంగా లక్షా యాభై కోట్లకు చేరువలో ఉన్నాయి.సంపద సృష్టిస్తా అని ఎన్నికల్లో గెలిచి ఇప్పుడు చూస్తే అప్పుల కుప్పగా ఆంధ్రప్రదేశ్ ను నిలిపారని విమర్శించారు .ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒకటైనా నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సూర్యప్రకాష్ రెడ్డి, నాయకులు మద్దికెర ప్రతాప్, పునీత్ కుమార్,రామేశ్వర రెడ్డి, రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ




**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాల పరిధిలో సుమారు 10 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు ,ప్రారంభోత్సవాల్లో కూటమి శ్రేణులతో కలిసి పాల్గొనడం జరిగిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కత్తిపూడిలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించారు .ఈ కార్యక్రమాల్లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త మేడిశెట్టి బాబీ ముఖ్య అతిథులగా హాజరయ్యారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ఏలేశ్వరం,ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడి మండలాల్లో నూతనంగా నిర్మించనున్న సిసి మరియు బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని,కత్తిపూడి శంఖవరంలో నూతనంగా నిర్మించిన బాలుర వసతి గృహాలను,పలు గోశాలలను ప్రారభించడం జరిగిందని ఎమ్మెల్యే సత్యప్రభ తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది పాలనలో 40 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు .రానున్న రోజుల్లో ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎ శ్రీనివాసరావు,కూటమి నాయకులు అలమండ చలమయ్య,వెన్నా ఈశ్వరుడు,బద్ది రామారావు,పర్వత సురేష్,యాళ్ల జగదీష్ గొంతిన సురేష్ కొమ్ముల కన్నబాబు ,బొదిరెడ్డి గోపి,జ్యోతుల పెదబాబు ,సూతి బూరయ్య,పెంటకోట మోహన్ మంతెన వెంకటరమణ ఇళ్ల అప్పారావు ,సూర్నీడి సురేష్ కీర్తి సుభాష్ సాదనాల లక్ష్మీబాబు సోమరౌతు చంద్రమౌళి రెక్కల రాము, కరణం సుబ్రహ్మణ్యం పలువురు కూటమి ననాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ఎన్నికల హామీలను అమలు చేయాలి

సిపిఎం డిమాండ్




**బద్వేల్ జూన్ 11 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు స్థానిక సిపిఎం పట్టణ కార్యాలయం నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై ముడియం చిన్ని అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తొలి వార్షికోత్సవం జరుపుకుంటూ ,ఇటీవలనే కడప మహానాడులో తమ పాలన గొప్పతనం గురించి చెప్పుకున్నారని,వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని ,పట్టణాలు మురికి కంపు కొడుతున్నాయని, వారం ,పది రోజులకు గాని మంచి నీరు అందించడం లేదని ,చెత్త ఎత్తే నాథుడు లేకుండా పోయారని ,దోమలు చెండాడి తింటున్నాయని ,ప్రజారోగ్యం క్షీణిస్తున్నదని, పెన్షన్ పెంపు తప్ప ఏ సంక్షేమ పథకము అమలు జరగలేదని, సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేసారని, పేదలకు రెండు సెంట్లు స్థలం, ఇల్లు, పట్టాలు హామీ కాగితాలు పైనే మిగిలయని, మరోవైపు విద్యుత్ చార్జీలు, ఇంటి పన్నుల భారాలు పెరిగిపోయాయని, ప్రతి సంవత్సరం 15 శాతం ఇంటి పన్నులు పెంచుతున్నారని, ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం రద్దు చేస్తామని హామీ ఇచ్చి కొనసాగించడం దుర్మార్గమని, అదాని వంటి కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, రాజధాని అమరావతి అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని ,అదే సందర్భంలో రాష్ట్రంలోని 123 పట్టణాలు, నగరపాలక సంస్థలను విస్మరించడం తగదని,పట్టణ అభివృద్ధికి, మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వాలని, సౌకర్యాలు మెరుగు పరచాలని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి .మున్సిపల్ మంత్రి దేశ, విదేశాల్లో పర్యటనలు చేస్తున్నారని, పట్టణ పరిపాలనను విస్మరిస్తున్నారని ,పట్టణాలలో కనీస సదుపాయ కల్పనను పట్టించుకోవడం లేదని, పన్నుల భారాలను అడ్డు అదుపు లేకుండా వేస్తున్నారని, సంవత్సర కాలంలో అభివృద్ధి, సంక్షేమం పరిమితం, పన్నుల భారాలు అపరిమితం చేసారని, మునిసిపల్ చైర్మన్లు, మేయర్ల పదవులు దక్కించుకోవడంపై కూటమి పార్టీలకున్న ఆసక్తి, పట్టణ ప్రజల సమస్యల పరిష్కారంపై లేకపోవడం శోచనీయమని, మహానాడులో తమ పాలన గొప్పతనం గురించి చెప్పుకుంటూ ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని ప్రకటించడం హాస్యాస్పదమని , సూపర్ సిక్స్ హామీలు నెరవేరకపోవడంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ఆదాయాలు లేవు, వ్యాపారాలు పడిపోయాయి. ఉపాధి దెబ్బ తిన్నదని, తమ సంవత్సర పాలనపై సమీక్ష చేసుకొని లోపాలను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉన్నదని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి, పట్టణాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల్ని ఐక్యం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, పట్టణ నాయకులు జి. నాగార్జున, సిఐటియు పట్టణ కన్వీనర్ నాగేంద్రబాబు, కో కన్వీనర్ పి.సి కొండయ్య, నాయకులు శివ, ఐద్వా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు అనంతమ్మ, పట్టణ నాయకురాళ్లు మస్తాన్ బీ,కైరూన్ బీ, శ్రామిక మహిళా సంఘం పట్టణ కన్వీనర్ మోక్షమ్మ, నాయకురాలు బాలమ్మ, రజక వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షులు సుబ్బరాయుడు, కెవిపియస్ పట్టణ నాయకులు నరసింహులు, వికలాంగుల హక్కుల సంఘం పట్టణ నాయకులు మూరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

ఏపీడబ్ల్యూజేఎఫ్



**నందిగామ, జూన్ 11 (ప్రజాజ్యోతి)** నందిగామ రెవిన్యూ డివిజన్ పరిధిలో కొంతమంది జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే తొలగించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఆకుల వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో వచ్చి నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణను కలిసి జర్నలిస్టు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా నాయకులు ఆకుల వెంకటనారాయణ మాట్లాడుతూ నందిగామలో కొంతమంది విలేకరులపై ప్రభుత్వం వదిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నందిగామలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వంలో తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టు రక్షణ కొరకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కమిటీలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏపీ .బీజేఏలకు ప్రాతినిధ్యం కల్పించిందని తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు హౌమ్ మంత్రి శాఖ ఆధ్వర్యంలో హై పవర్ కమిటీ జిల్లా పోలీసు అధికారులతో కూడిన కమిటీలు నామమాత్రంగా ఉన్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కు 50 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కోరారు. మీడియా అకాడమీ బలపితం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేట సమాచార శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టు జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అవార్డులను కొన్ని సంవత్సరాలకు ఇవ్వడం లేదని తక్షణమే జర్నలిస్టులు అవార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని జర్నలిస్టులకు కార్మిక బీమా సదుపాయం గుర్తింపు చేయాలని ఆరోగ్య భీమా సదుపాయం కూడా అమలు చేయాలని కోరారు. జర్నలిస్టులకు వయ్సోభారం నిండిన తర్వాత వారి యొక్క స్థితిగతులను అవసరాలను దృష్టిలో పెట్టుకొని మండల కేంద్రాల్లో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కోరారు. ది న్యూ ఇండియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పటాన్ మీరా హుస్సేన్ ఖాన్ జర్నలిస్టుల ఆందోళనకు సంఘీభావం తెలియజేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘ నాయకులు శ్రీనివాసరావు ,మీడియా ప్రతినిధులు అనిల్ సురేష్ ఖుద్దుs, చందు రాజు సాంబ నరసింహ మీరా సీత రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పుడు ఒక భరోసా కలెక్టర్ అండగా

పీ4 కింద డిఆర్డిఏ దత్తత



**బాపట్ల జూన్ 11 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** చీరాల మండలం హస్తినాపురం గ్రామానికి చెందిన పముజుల వెంకటశిరీష ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు గ్రామ సమాఖ్య సహాయకురాలిగా పని చేస్తున్న ఆమె భర్త వదిలేసిన అనంతరం తన కుమారుడు పవన్ కోసమే జీవించేది తల్లి మృతితో పవన్ ఏకాకిగా మిగిలాడు బాపట్లలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్న అతని భవిష్యత్ నిశ్చలమవుతోంది ఈ విషాద కథ తెలుసుకున్న కలెక్టర్ వెంకటమురళి వెంటనే స్పందించారు పవన్‌ను పీ4 కింద డిఆర్డిఏ దత్తతకు తీసుకొని గ్రామ సమాఖ్య సభ్యుల సహకారంతో 50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నన్ను కలవొచ్చు అని పవన్‌కు భరోసానిచ్చారు ఈ సందర్భంగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు

## గ్రామాల అభివృద్ధికి కీలక అడుగు వేసింది చంద్రబాబు ప్రభుత్వం.

ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**కంచికచర్ల, జూన్ 11 (ప్రజాజ్యోతి)** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ంచికచర్ల పట్టణం మోడల్ కాలనీ నందు 80 లక్షల రూపాయల సీసీ రోడ్లు మరియు పెండ్యాల గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 18,50,000 రూపాయల కెమిస్ట్రీ ల్యాబ్ ను ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల బుధవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె సౌమ్య మాట్లాడుతూ పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది ఇదే నినాదంతో ముందుకు వెళ్తోంది. ఏపీలో కూటమి సర్కార్ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులు సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టి పల్లెల్లో అసలైన పండుగ వాతావరణం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందనీ తెలియజేశారు .అభివృద్ధి పనులు చేపట్టి పల్లెలకు పూర్వవైభవం తీసుకురావాలనే ఆలోచనలో కూటమి సర్కార్ పనిచేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ (బాబు) కూటమి నేతలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100/112 కాల్కు స్పందించి ఇరువురి ప్రాణాలు కాపాడిన ఆంధ్ర పోలీసులు.



విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్..



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** డయల్ 100/112కు సకాలంలో స్పందించి, ఉద్యోగ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించిన ఆంధ్ర ఎస్ఐ కే.సీతారాంను అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్. డయల్ 100/112 కాల్స్ కు తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. ఆంధ్ర పోలీసు స్టేషనులో ఎస్ఐగా పని చేస్తున్న కే.సీతారాం డయల్ 100/112 కాల్ కు సకాలంలో స్పందించి, సంఘటనా స్థలంకు చేరుకొని, రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇరువురి ప్రాణాలను కాపాడి, ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించినందుకుగాను ఎస్ఐ కే.సీతారాంను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జూన్ 11న ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళ్ళితే.. జూన్ 10, రాత్రి సుమారు 8గంటల సమయంలో ఆంధ్ర పోలీసు స్టేషనుకు డయల్ 100/112కు బిరసాదవలన గ్రామ సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిపై ప్రమాదం జరిగినట్లుగా సమాచారం అందింది. వెంటనే ఆంధ్ర ఎస్ఐ కే.సీతారాం హుటాహుటిన పోలీసు స్టేషనుకు 8 కి.మీ. ల దూరంలో ఉన్న బిరసాడ వలస గ్రామ సమీపంలోని గ్రీన్ఫీల్డ్ జాతీయ రహదారి వద్దకు చేరుకొని, రహదారి ప్రమాదంలో తీవ్రమైన గాయాలతో ఇద్దరు వ్యక్తులు అపస్మారక స్థితిలో జాతీయ రహదారిపై పడి, రక్తస్రావం అవుతున్నన్నట్లుగా గుర్తించి, సమాచారాన్ని 108కు అందించారు. రాత్రి కావడం, జాతీయ రహదారిపై ఎవ్వరూ కనబడక పోవడంతో సమీప గ్రామానికి వెళ్ళి, గాయపడిన ఇరువురిని ఆసుపత్రికి తరలించేందుకు సహాయాన్ని అందించాలని కోరారు. అనంతరం, గ్రామస్థులు, 108 సిబ్బంది సహకారంతో సహకారంతో గాయపడిన ఇరువురిని అంబులెన్సులో ముందుగా గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రథమ చికిత్స అందించారు. వైద్యుల సూచనలతో మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో అనంతరగిరి మండలం రొంపల్లి పంచాయతీ గూడెం గ్రామానికి చెందిన (1) గెమ్మెల రాంబాబు (2) గెమ్మెల అప్పలస్వామి ప్రాణాలు నిలిచాయి. ప్రస్తుతం గాయపడిన ఇరువురి విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. డయల్ 112/100కు సకాలంలో స్పందించి, గాయపడిన వ్యక్తులను త్వరితగతిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ఉద్యోగ బాధ్యతలను సమర్ధవంతంగా, సమయస్ఫూర్తితో నిర్వహించిన ఆంధ్ర ఎస్ఐ కే.సీతారాంను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా తమ కుటుంబ సభ్యుల ప్రాణాలు నిలిపిన ఆంధ్ర ఎస్సైకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## పల్లి పండుగలో భాగంగా వంతెనకు శంకుస్థాపన

చీరాల – బాపట్ల ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభం





**బాపట్ల జూన్ 11 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)**దకూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లి పండుగ కార్యక్రమంలో భాగంగా బాపట్ల మండలంలోని ఆసోది వారిపాలెం సీసీ రోడ్ అడవిపల్లి పాలెం గ్రామాల మధ్య ఉన్న ఈపురుపాలెం స్ట్రైట్ కట్ డ్రైన్‌పై బుధవారం నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కలసి శంకుస్థాపన చేశారు. ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించేలా ఈ వంతెనను నిర్మించనున్నారు. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు పాల్గొన్నారు. తహసీల్దార్ సలీమా, ఎంపిడిఓ బాబురావు, ఈఒపి ఆర్.డి. శ్రీనివాసరావు, ఎఈ మోహన్ రావు తదితరులు హాజరయ్యారు .వంతెన నిర్మాణంతో గ్రామాల మధ్య కనెక్టివిటీ మరింత మెరుగవుతుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. ప్రాథమిక పనులు ప్రారంభించినట్లు తెలియజేశారు . వెయ్యిళ్ళ ప్రజలు ఎదురుచూస్తున్న అభివృద్ధి కల సాకారమవుతోందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇది గ్రామ అభివృద్ధికి ఒక కీలక ముందడుగుగా భావించబడుతోంది. గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుంది.

ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగించింది

ఎమ్మెల్యే సౌమ్య





**నందిగామ, జూన్ 11 (ప్రజాజ్యోతి)** నందిగామ నియోజకవర్గంలో నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయల సీసీ రోడ్డును ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. బుధవారం నాడు నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహారావు మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్యమవుతుంది. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులు చేపట్టాం అన్నారు. సంక్రాంతిలోపు గ్రామాల్లో 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందన్నారు. జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారు" అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక పార్టీ నేతలు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సే టిడిపి లక్ష్యం

మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** రైతన్నల శ్రేయస్సే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ అన్నారు.పొందూరు మండల కేంద్రంలో విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు వేయడం ద్వారా మంచి దిగుబడి సాధించవచ్చునన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను రాయితీ పై రైతులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , , ఎ.ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము ,కాలెపు శ్రీనివాస రావు,వ్యవసాయ శాఖ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

# వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి సీజీఆర్ఎఫ్ లోకల్ కోర్టులు

నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ

**మెట్‌పల్లి :** అపరిష్కృతంగా మిగిలిపోయిన విద్యుత్ సంబంధిత సమస్యలు తక్షణమే పరిష్కరించడానికి లోకల్ కోర్టులు నిర్వహిస్తున్నామని, అందుకు విద్యుత్ అధికారులు,సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని సీజీఆర్ఎఫ్-2, నిజామాబాద్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మెట్ పల్లి లో విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సంబంధించి ఏర్పాటు చేసిన పరిష్కార వేదిక-లోకల్ కోర్టు ఫోరమ్ చైర్ పర్సన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు వినియోగారుల సమస్యను లోతుగా పరిశీలించి వెనువెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని, ఉపేక్షిస్తే, అలసత్వం ప్రదర్శించిన ఉద్యోగులపై కఠినమైన చర్యలుంటాయన్నారు. వినియోగదారుల పట్ల జవాబుదారీ తనంతో ఉండాలని, అన్ని విధ్యుత్ కార్యాలయాల ముందర పౌర సేవా పత్రం అతికించాలని, ఇంజనీర్లు, సిబ్బంది చరవాణి నంబర్లను గోడలపై రాయించాలని ఆదేశించారు. రైతులు, వినియోగారులు విద్యుత్ ఆదా కొరకు తమ వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోకల్ కోర్టు లో ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాలేదని, భవిష్యత్తులో సిజిఆర్ఎఫ్ లోకల్ కోర్టు ల గురించి వినియోగదారుల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, మెంబర్ ఫైనాన్స్ కిషన్, జగిత్యాల ఎస్ఈ షాలియా నాయక్, మెటుపల్లి డిఈ గంగారాం, ఏడీఈ లు మనోహర్, రఘుపతి, ఏఈలు రవి, ప్రదీప్, శివకుమార్, శ్రీనివాస్, అజయ్, మెటుపల్లి సబ్ డివిజన్ లోని మూడు సెక్షన్ల వినియోగదారులు, రైతులు హాజరైనారు.



# అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**జగిత్యాల :** అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.. బుధవారం జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో రూపాయలు 6 లక్షల నిధులతో నిర్మించిన గౌడ యువజన సంక్షేమ సంఘం నూతన భవనాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.గౌడన్న లకు రక్షణగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేపట్టారని,గౌడన్న గాయపడితే వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారు.రక్షణగా ప్రతి గీత కార్మికుడు కిట్లను తప్పనిసరిగా వాడుకోవాలన్నారు.చల్గల్ వ్యవసాయ మార్కెట్ లో 2 కోట్ల తో సీసీ రోడ్,ధాన్యం ఆరబోతకు ఫ్లోర్ పనులు పూర్తయ్యాయని,18 కోట్ల తో జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు అయిందని,జగిత్యాల జిల్లా లో జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు.ప్రతి గ్రామానికి 20 నుండి 50 లక్షల వరకు ఈజీఎస్,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయటం జరిగింది.హస్నాబాద్ గ్రామాన్ని పైలట్ గ్రామం గా ఎంపిక చేసి 45 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయటం జరిగింది.కొందరికి డబ్బులు కూడా అకౌంట్ లో జమ అయ్యాయి అన్నారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి,సంక్షేమంలో దూసుకుపోతుంది అని అన్నారు.ముఖ్యమంత్రి తో కలసి పనిచేసి మరిన్ని నిధులు తెచ్చి కుల సంఘాల అభివృద్ధికి,జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి,డిఈ మిలింద్,ఏఈ విజయ్, కార్యదర్శి ప్రమోద్, మాజీ ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి, గౌడ్ సంఘం అధ్యక్షులు వెంకటరాజం, నాయకులు సుగుణాకర్ రావు, భీమారావు,దూడ వెంకటేష్,వావిలాల నవీన్, ధర్మరాజు,సుదర్శన్,పూర్ణచందర్ రావు,రాజశేఖర్, విగ్నేష్, గౌడ సంఘ సభ్యులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు



# పోషణ తో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

**జగిత్యాల :** "మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో అమ్మ మాట ? అంగన్ వాడి బాట కార్యక్రమాన ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని,ఈ అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం మరియు పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రైవైట్ బడులకు ధీటుగా పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు.. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు, ఆట వస్తువులు,ఫర్నిచర్లు,మ్యాట్లు , ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అందజేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు - త్రాగు నీరు,మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు..ఈ విధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత ,అంగన్ వాడి బడి తర్వాతి ఒడి గా ఉంటుందని అన్నారు. ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందని అందుకని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగడి వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అందరిని కోరారు. చివరగా అంగన్ వాడి కేంద్రములో ఏర్పరిచిన బడి గంటను జిల్లా కలెక్టర్ ప్రారంభించి గంట కొట్టారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సుధన్, జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్, సిడిపిఓ వాణిశ్రీ, సూపర్వైజర్లు పవిత్ర, లత, అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, తల్లిదండ్రులు పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

**జగిత్యాల:** ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ సూచించారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం 100 రోజుల కార్యాచరణలో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం నూకపల్లి గ్రామంలో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్,జిల్లా ఉప వైద్యదికారి డాక్టర్ యన్. శ్రీనివాస్, వైద్యాధికారి డాక్టర్ సౌజన్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కల్లెడ ఆధ్వర్యంలో సమీకృత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ టి బీ అనుమానితులను ఇక్కడే పరీక్షించి ఎక్సరెలు కూడా నిర్వహించి పలితాలు వెంటనే తెలుపుతున్నామని చెప్పారు.. వీరిలో ఎక్కువగా 60 సంవత్సరములు పైబడిన వృద్ధులు పొగ తాగే వారు ఆల్కహాల్ సేవించేవారు పొగాకు తినేవారు డయాబెటిస్ ఉన్నవారు పూర్వం టీ బీ మందులు వాడినవారు, వారి సన్నిహితులకు పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ అయితే ఉచిత మందులతో పాటు పోషణ బత్యం ఇవ్వబడుతుంది తెలిపారు.ఆనంతరం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 201 మందినీ పరీక్షించి 69 రక్త నమూనాలను శాంపిల్స్ సేకరించి టీ- హబుకు పంపించారు.అలాగే 52 మందికి హెచ్ఐవి పరీక్షలు చేశారు. అలాగే క్షయ అనుమానితులు 20 మందికి శాంపిల్స్ సేకరించి సి బీ నాట్ జగిత్యాల ఆసుపత్రికి పంపించారు.. 100 రోజుల కార్యాచరణ లో జిల్లాలోని అన్ని సబ్ సెంటర్స్ కవర్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ శ్రీనివాస్,సూపర్వైజర్ శోభారాణి, ఏఎన్ఎం,వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు. పాల్గొన్నారు



## ప్రమాదంలో స్వేచ్ఛా ప్రజాస్వామ్యం

**టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య**

**ప్రశ్నార్థకంగా మారిన జర్నలిస్టుల ఐక్యత**

**టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ**

**విజయవంతంగా ముగిసిన జిల్లా మూడవ మహాసభలు**

దేశంలో, రాష్ట్రంలో జర్నలిస్టుల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందని, అందులోనూ జర్నలిస్టుల ఐక్యత ప్రశ్నార్థకంగా మారుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక టీఎన్జీవో సమావేశ భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలు అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ అశోక్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య, తాటికొండ కృష్ణ మాట్లాడుతూ గత ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏర్పడిందని గుర్తు చేశారు. సంఘం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాల కోసం ఎన్నో పోరాటాలు చేశామని తెలిపారు. గతంలో పనిచేసిన, ప్రస్తుతం కొనసాగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమని, జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది జర్నలిస్టులు పాతిక, 30 సంవత్సరాలకు పైగా పని చేసినా నేటికీ ఇందిరమ్మ ఇండ్లు గాని, ఇండ్ల స్థలాలు గాని కేటాయించకపోవడం అన్యాయమన్నారు. సామాన్యులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా జర్నలిస్టులపై అధికార, విపక్ష నాయకులు దాడులకు పాల్పడటం విచారకరమని తెలిపారు. ప్రజల సంక్షేమం కోరే జర్నలిస్టు మిత్రులు వారి కుటుంబాల యోగక్షేమాలను పట్టించుకోవాల్సిన అవసరం కూడా ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని ముందిండి నడిపించిన జర్నలిస్టులకు గత సీఎం కేసీఆర్ ఏమాత్రం న్యాయం చేయలేకపో యారని ఘాటుగా విమర్శించారు. జర్నలిస్టులంతా పారదర్శకంగా, నీతి నిజాయితీగా ప్రజా సమస్యలపై గలమెత్తుతూ సామాన్యులకు న్యాయం చేసే విధంగా కథనాలను ప్రచురించాలని ఈ సందర్భంగా సూచించారు. జర్నలిస్టులను ఆయా సంస్థలు గుర్తించి వార్త కథనాలు రాయించుకుంటూ ఇచ్చే గుర్తింపు కార్డులను అధికార యంత్రాంగం పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. అక్రిడేషన్ కార్డుల కాల పరిమితి అయిపోయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పొడిగించడం దారుణమని, ఇప్పటికైనా కొత్త అక్రిడిటేషన్ కార్డులను, రైల్వే పాసుల రాయితీని వెంటనే జర్నలిస్టులందరికీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రెస్ అకాడమీ జర్నలిస్టులను విచ్ఛిన్నం చేయకుండా, వివక్ష చూపకుండా ప్రతి జర్నలిస్టుకు శిక్షణ, నైపుణ్య తరగతులు నిర్వహించాలని వృత్తిపరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అందుకోసం స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేని అక్రిడేషన్ కార్డుల కంటే వనపర్తి జిల్లాలో జర్నలిస్టుల సంఖ్య అధికంగా ఉందని, ఈ జర్నలిస్టులంతా ఐక్యమత్యంగా సమస్యలపై పోరాడి సాధించుకోవాలని గుర్తు చేశారు. గత 30 ఏళ్ల క్రితమే వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పడి ఐక్యంగా ఉండి దాదాపు 50 మంది విలేకరులు ఇండ్ల స్థలాలు, ఇండ్లను సాధించుకున్నారని, ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నామని తెలిపారు. సుదీర్ఘకాలంగా జర్నలిస్టుల సమస్యలు పెండింగ్లో ఉంటున్నాయని వాటిపైన ఐక్యంగా పోరాడేందుకు కనీసం వందమంది కలిసి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఉమ్మడిగా ఉంటూ ఐక్యంగా సమస్యల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకొని కార్యాచరణ అమలు కోసం కలసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్ ప్రభు, రాష్ట్ర కమిటీ సభ్యులు పరిపూర్ణం, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామచందర్, సీనియర్ జర్నలిస్టులు రమేష్, పూరి సురేష్ శెట్టి, పత్రికల విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పారిశుధ్య సహాయకులకు శిక్షణ తరగతులు

**కోరుట్ల, :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ప్రధానోపాధ్యాయులకు, తోపాటు పాఠశాల పారిశుధ్య సహాయకులకు (స్కావేంజర్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గంగుల నరేశం హాజరై మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు,బాల ,బాలికల మూత్రశాలలు,తరగతి గదులు,చెట్లు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు.ఆనంతరం అల్లమయ్య గుట్ట ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్. అనిల్ మాట్లాడుతూ వర్ష కాలం దృష్ట వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాబట్టి నీటి నిల్వలు పాఠశాల ఆవరణలో ఉండకుండా చూడాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు, ఎ.శ్రీనివాస్,నల్ల భూమయ్య,సీహెచ్.కృష్ణ మోహన్ రావు,ఆర్.పి శ్రావణ్ ,సిఆర్పీలు పి.గంగాధర్,జ్యోతి,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీలో ఉండి బీసీలను మోసం చేయాలని చూస్తున్న ఆర్ కృష్ణయ్య

**జిఓ ను కోర్టు కొట్టేస్తే ఆర్ కృష్ణయ్య బిల్లును 9 వ షెడ్యూల్ లో పెట్టించగలడా?**

**40ఏండ్ల నుండి బిసిల రిజర్వేషన్ కోసం పోరాడి ఎందుకు రిజర్వేషన్ సాధించలేదు**

**ప్రశ్నించిన మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్**

**హైదరాబాద్ :** బీజేపీ లో ఉండి ఆర్ కృష్ణయ్య బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ విమర్శించారు. బుధవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ 42 శాతం బిసి రిజర్వేషన్ కు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభ్జుత్వం తెచ్చిన జిఓ ను కోర్టు కొట్టేస్తే ఆర్ కృష్ణయ్య బిల్లును అమిత్ షా తో మాట్లాడి 9 వ షెడ్యూల్ లో పెట్టించగలడా? అని సవాల్ విసిరారు.40ఏండ్ల నుండి బిసిల రిజర్వేషన్ కోసం పోరాడి ఎందుకు రిజర్వేషన్ సాధించలేదు ప్రశ్నించిన మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్లోకల్ బాడీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలి అని ఆర్ కృష్ణయ్య అంటుండురిజర్వేషన్ మీద ప్రత్యేక ఉూ విడుదల చేయాలని అంటుండులేదంటే గాంధీ భవన్ ను ముట్టడి చేస్తాం ధర్నా చేస్తాం అంటుండుఉనీ ను కోర్టు కొట్టేస్తే ఆర్ కృష్ణయ్య బిల్లును 9బిష్ర షెడ్యూల్ లో పెట్టించగలడా?జవాబు చెప్పాలని డిమాండ్ చేసారు. దామాషా ప్రకారం బిసి లకు హక్కులను కల్పించాలని రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చిండురాహుల్ గాంధీ ఒత్తిడి వలనే కేంద్రంలో బీజేపీ కులగణన చేస్తున్నదని ఆర్ కృష్ణయ్య ఒప్పుకోవాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బిల్లు పెట్టి గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపిన మన్నారు.ఆర్ కృష్ణయ్య కు చిత్త శుద్ధి ఉంటే బీజేపీ ఎంపీ గా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బిల్లును 9బిష్ర షెడ్యూల్ లో పెట్టించాలిలేదంటే కాంగ్రెస్ పై విమర్శలు మానుకోవాలి1992 లో ఇంద్ర సహని వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో 50శాతం దాటకుడదని కాప్ విధించారు2006 లో నాగరాజు కేసులో ప్రమోషన్స్ కు కూడా 50శాతం మించకూడదని చెప్పారుఎన్టిఆర్ హాయంలో 32శాతం రిజర్వేషన్ ఉందిసీఎం రేవంత్ రెడ్డి కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తుండు అనీ గ్రహించాలన్నారు.

## ఏడాదిలో ఐదు వందల రోబోటిక్ సర్జరీలు

**హైదరాబాద్ :** మెడికవర్ హాస్పిటల్ లో ఒక సంవత్సర కాలంలో ఐదు వందల రోబోటిక్ సర్జరీ లు విజయవంతంగా పూర్తి చేసినట్లు మెడికవర్ డాక్టర్ల బృందం తెలిపింది.. హైదరాబాద్ మాదాపూర్ లోని మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో డాక్టర్స్ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్ లో అన్ని విభాగల డాక్టర్ లు తక్కువ సమయం లో ఐదు వందల రోబోటిక్ సర్జరీ లు చేయడం అరుదైన ఘనత అన్నారు.. మెడికవర్ మేనేజ్ మెంట్ సహకారంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు..

# బ్రెస్ట్ క్యాన్సర్ ఎలా గుర్తించాలి?



ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ప్రతి చిన్న లక్షణాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. స్త్రీలలో అత్యంత సాధారణ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్. అనేక కారణాలు బ్రెస్ట్ క్యాన్సర్‌కు దారితీయవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలేంటో మొదట్లోనే తెలుసుకుంటే.. వ్యాధి తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. క్యాన్సర్.. ఇదో భయంకర మహమ్మారిగా మారి ప్రజల్ని వెంటాడుతోంది. ప్రస్తుతం చాలా మంది ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఇది ఎప్పుడు ఏ రూపంలో ఎవరినీ ఎటాక్ చేస్తుందో తెలియకుండా భయపెడుతోంది. కానీ, క్యాన్సర్ అనేది ముందుగానే గుర్తించగలిగితే, సమర్ధవంతమైన చికిత్స ద్వారా పూర్తిగా తగ్గించవచ్చు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ప్రతి చిన్న లక్షణాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. స్త్రీలలో అత్యంత సాధారణ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ (స్తన్య గ్రంధి క్యాన్సర్). అనేక కారణాలు బ్రెస్ట్ క్యాన్సర్‌కు దారితీయవచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలేంటో మొదట్లోనే తెలుసుకుంటే.. వ్యాధి తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.కారణం లేకుండా అకస్మాత్తుగా బరువు తగ్గడం బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణం. రోజుల వ్యవధిలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ కేజీలు బరువు తగ్గిపోతే.. వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. స్తనాలు గట్టిపడటం, ఎర్రగా మారడం లేదా అసాధారణ వేడిని అనుభూతి చెందడం బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణంగా నిపుణులు చెబుతున్నారు. అలాగే, రొమ్ములలో గడ్డలు, చనుమొనలో మార్పులు, చనుమొన నుండి డిశ్చార్జ్ లేదా చర్మంపై ఎరుపు, దద్దుర్లు వంటివి రొమ్ము క్యాన్సర్ లక్షణాలు కావచ్చు అంటున్నారు. రొమ్ములపై నిరంతర దురద లేదా గాయం కనిపించడం బ్రెస్ట్ క్యాన్సర్ మరో లక్షణంగా నిపుణులు చెబుతున్నారు. అలాగే, స్తన పరిమాణంలో మార్పులు రొమ్ము క్యాన్సర్ లక్షణం కావచ్చు. స్పష్టమైన కారణం లేకుండా ఒక రొమ్ము పరిమాణం పెరగడం లేదా ఆకారంలోకి మారడం కూడా బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణంగా చెబుతున్నారు. చంకలో లేదా కాలర్‌బోన్ దగ్గర వాపు ఉంటుంది. రొమ్ము క్యాన్సర్ ఆ ప్రాంతంలోని శోషరస గ్రంథులకు వ్యాపిస్తుంది. కాబట్టి రొమ్ము, చుట్టు పక్కల ప్రాంతాల్లో వాపు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# గట్ హెల్త్ బాగుండాలంటే!



మన శరీరంలో దాదాపు 70 శాతం రోగనిరోధక శక్తికి పేగులే కేంద్రంగా ఉంటాయి. అందుకే పేగులు ఆరోగ్యంగా ఉండటం అంటే మన శరీరం మొత్తానికి ఆరోగ్యంగా ఉండటానికి బలమైన ఆధారం. పేగుల ఆరోగ్యం బాగుంటే మన శరీరానికి వ్యాధులను తట్టుకునే శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. మన శరీరంలోని జీర్ణవ్యవస్థలో రకరకాల సూక్ష్మజీవులు ఉంటాయి. వీటిలో బాక్టీరియా, ఫంగస్, వైరస్ లాంటి జీవులు ఉంటాయి. ఈ సూక్ష్మజీవుల సముదాయాన్ని గట్ మైక్రోబయోమ్ అని పిలుస్తారు. వీటి సమతుల్యత పేగు ఆరోగ్యానికి చాలా అవసరం. ఇది బలహీనపడితే జీర్ణ సంబంధిత సమస్యలతో పాటు, మానసిక సమస్యలకూ దారితీస్తుంది. ఆరోగ్యంగా ఉన్న పేగు ప్రతిదాన్నీ సమర్థంగా జీర్ణిస్తుంది. శక్తివంతమైన పోషకాలను శరీరానికి అందించి మలాన్ని బయటకు పంపే పనిలో కీలకంగా పనిచేస్తుంది. అలాగే మన శరీరంలో హార్మోన్ల సమతుల్యతకు అవసరమైన సెరోటొనిన్ అనే నరాల రసాయనం కూడా పేగులే ఉత్పత్తి చేస్తాయి. అందుకే పేగులను రెండవ మెదడు అని కూడా అంటారు. పేగుల ఆరోగ్యం బాగాలేకపోతే గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు రావడానికి అవకాశం ఉంటుంది. ముందురోజు వండిన అన్నాన్ని నీటిలో నానబెట్టి రాత్రంతా ఉంచి మరునాడు తినడం. ఇలా చేయడం వల్ల ఆ అన్నంలో సహజంగా ప్రోబయోటిక్స్ ఏర్పడతాయి. ఈ ఆహారం పేగులోని మంచి బాక్టీరియాను పెంపొందించడానికి సహాయపడుతుంది. దీన్ని తరచుగా తీసుకుంటే పేగు వ్యవస్థ బలపడుతుంది. మజ్జిగలో దాగిన ఆరోగ్య రహస్యాలు చాలా ఉంటాయి. పెరుగు నుంచి వెన్న తీసేసిన తర్వాత మిగిలేది మజ్జిగ. ఇది జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే లాక్టోబాసిలస్ అనే బాక్టీరియా మన పేగులకు ఆరోగ్యాన్ని అందిస్తుంది. ఇది శరీర వేడిని తగ్గిస్తుంది, శరీరాన్ని చల్లబరుస్తుంది. ఆరోరూట్ కంద.. ఇది పసుపు రంగులో ఉండే ఒక రకమైన కందమూలం. దీని ముద్దను కంజీలా తయారు చేసి తాగడం ద్వారా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది తేలికగా జీర్ణమయ్యే పదార్థం కావడంతో పేగులు బలపడటానికి సహాయపడుతుంది. ఇది శరీరానికి తేలికగా శక్తిని అందిస్తుంది. ఈ మూడు ఆహారాలను మన రోజువారీ జీవితంలో భాగం చేసుకుంటే పేగులలో ఉన్న చెడు బాక్టీరియా తగ్గి మంచి సూక్ష్మజీవులు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో పేగులు పూర్తిగా శుభ్రం అవుతాయి. జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. దీర్ఘకాలికంగా చూస్తే ఇది శరీర ఆరోగ్యాన్ని మొత్తం మెరుగుపరిచే ప్రక్రియ అవుతుంది. ఈ చిన్న చిన్న మార్పులతో మన శరీరాన్ని, పేగులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# గంజి నీళ్లు పారబోస్తున్నారా?



గంజి అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుంది. జుట్టు చిక్కులు పడకుండా మృదువుగా ఉండేందుకు రైస్ వాటర్ ఉపయోగపడుతుంది. జుట్టు మృదువుగా మారడంతో ఈజీగా స్టైల్ చేసుకోవచ్చు. రైస్ మీ జుట్టుకు కండీషనర్‌లా కూడా పనిచేస్తుంది. ఇది జుట్టును ఆరోగ్యాన్ని కాపాడి మృదువుగా మారుస్తుంది. అన్నం వండిన తరువాత వచ్చే గంజితో అనేక లాభాలున్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ రైస్ వాటర్ ఆరోగ్యానికి మాత్రమే కాదు.. అందానికి, జుట్టు సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. గంజిలో అమైనో ఆమ్లాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఈ రైస్ వాటర్‌ను జుట్టుకు అప్లై చేయడం వల్ల పెరుగుదలను వేగవంతం చేస్తుంది. గంజి నీళ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు తల చర్మాన్ని శుభ్రంగా ఉంచుతాయి. గంజి నీళ్లు స్కాల్ప్‌పై ఉండే మలినాలను తొలగించడంలో సమర్ధవంతంగా పనిచేస్తాయి. రెగ్యులర్‌గా రైస్ వాటర్‌ను ఉపయోగించడం వల్ల జుట్టు మెరుస్తుంది. నల్లని నిగారించే జుట్టు కోసం తరుచూ గంజిని అప్లై చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.బియ్యం నీళ్లలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు తలపై దురద, డ్రై స్కాల్ప్ సమస్యలను తగ్గిస్తాయి. దీంట్లో విటమిన్లుంటాయి. ఇవి జుట్టును మాయిశ్చరైజ్ చేస్తాయి. సిల్కీగా, ఆరోగ్యంగా తయారు చేస్తాయి. మాడు దురదతో పాటూ చుండ్రు కూడా తగ్గిస్తుంది. సీబమ్ ఉత్పత్తిని నియంత్రించి మాడు పొడిబారకుండా మరీ జిడ్డుగా కాకుండా చేస్తుంది. బియ్యం నీళ్లలో ఉండే స్టార్చ్ వల్ల పేల సమస్య కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. రైస్ వాటర్‌లో ఉండే ఇనాసిటోల్ జుట్టు రాలడాన్ని తగ్గించి కుదుళ్లను బలంగా తయారు చేస్తుంది. గంజి నీళ్లు జుట్టులో తేమ పోకుండా చూసుకుంటాయి. గంజి అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుంది. జుట్టు చిక్కులు పడకుండా మృదువుగా ఉండేందుకు రైస్ వాటర్ ఉపయోగపడుతుంది. జుట్టు మృదువుగా మారడంతో ఈజీగా స్టైల్ చేసుకోవచ్చు. రైస్ మీ జుట్టుకు కండీషనర్‌లా కూడా పనిచేస్తుంది. ఇది జుట్టును ఆరోగ్యాన్ని కాపాడి మృదువుగా మారుస్తుంది.

# బొప్పాయి తిని గింజలు పారేస్తున్నారా?



బొప్పాయి పండు ఆరోగ్యానికి ఎంతో మంచిదని మనందరికీ తెలుసు. అయితే చాలా మంది ఆ పండు తిన్న తర్వాత దాని విత్తనాలను పనికిరానివిగా భావించి పడేస్తూ ఉంటారు. కానీ ఆయుర్వేదం ప్రకారం.. ఈ విత్తనాలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. బొప్పాయి విత్తనాల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి సంబంధించిన అనేక సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. జీర్ణ సమస్యలకు మంచి పరిష్కారం.. బొప్పాయి విత్తనాలు జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తాయి. అధిక గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలపై ఇవి బాగా పనిచేస్తాయి. 1 లేదా 2 విత్తనాలను మెత్తగా నలిపి 1 గ్లాసు గోరువెచ్చని నీటిలో కలపాలి. భోజనం తర్వాత రోజుకు ఒకసారి తాగితే జీర్ణవ్యవస్థ బాగుపడుతుంది.మహిళలకు నెలసరి సమస్యల నివారణకు.. బొప్పాయి విత్తనాలు నెలసరి సమయంలో వచ్చే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయని ఆయుర్వేదం చెబుతోంది. నెలసరి క్రమంగా రావడానికి ఇది తోడ్పడుతుంది. 1 టీస్పూన్ బొప్పాయి విత్తనాల పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి తాగాలి. నెలసరి రావడానికి 3 లేదా 4 రోజుల ముందు నుండి రోజుకు ఒకటి లేదా రెండు సార్లు ఈ మిశ్రమాన్ని తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. చర్మ ఆరోగ్యానికి సహజ పరిష్కారం.. ఈ విత్తనాలు చర్మానికి సహజ టోనర్ లా పనిచేస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మొటిమలు, మచ్చలు, రంగు మారిన చర్మం వంటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగించగలదు. 1 టీస్పూన్ విత్తనాల పొడిని తీసుకుని, అందులో 1 టీస్పూన్ తేనె లేదా పెరుగు కలిపి మిశ్రమం తయారు చేయాలి. ఈ ప్యాక్ ను ముఖంపై రాసి వారానికి కనీసం ఒకసారి వాడితే చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుంది. శ్వాస సంబంధిత సమస్యలకు ఉపశమనంగా.. బొప్పాయి విత్తనాలలో సహజ సలైన్ శక్తి ఉండటం వల్ల శ్వాస సంబంధిత ఇబ్బందులపై ఇది పని చేస్తుంది. ముఖ్యంగా ఆస్తమా, శ్వాసకోశ వాపు వంటి సమస్యలతో బాధపడే వారికి ఉపశమనం కలిగిస్తుంది. 1 టీస్పూన్ విత్తనాల పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి రోజుకు ఒకటి లేదా రెండు సార్లు తాగాలి. దీని వల్ల శరీరంలోని మలిన శ్లేష్మం తొలగిపోతుంది. బొప్పాయి విత్తనాలను పడేయకుండా.. వాటిని సరిగ్గా వాడితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జీర్ణ సమస్యల నుండి మొదలుకొని చర్మం, నెలసరి, శ్వాస సమస్యల వరకు సహజంగా మెరుగుపడటానికి ఈ విత్తనాలు సహాయపడతాయి. ఇకపై బొప్పాయి తిన్నప్పుడు విత్తనాలను పడేయకుండా ఇలా జాగ్రత్తగా వాడండి.

# పోషక ఖజానా పర్పుల్ క్యాబేజీ..




పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కళ్ళ ఆరోగ్యానికి పర్పుల్ క్యాబేజీ చాలా మంచిది. కంటి చూపు మెరుగుపరచడమే కాకుండా, కంటిశుక్లం రాకుండా కూడా ఇది సహాయపడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ప్రతి సీజన్‌లో వచ్చే ప్రత్యేక కూరగాయలలో క్యాబేజీ ఒకటి. ఇది ఆరోగ్యానికి ఔషధ నిధిలా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే, దాదాపు అందరూ ఆకుపచ్చ క్యాబేజీని ఎక్కువగా తింటూ ఉంటారు. కానీ, చాలా తక్కువ మందికి మాత్రమే ఊదా రంగు క్యాబేజీ, దాని ఉపయోగాల గురించి తెలిసి ఉంటుంది. కానీ, ఇందులో పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి మరియు ఐరన్ వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది బరువు తగ్గడం నుండి ఆర్థరైటిస్, అల్సర్ల వరకు సమస్యలలో ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పచ్చి క్యాబేజీ కంటే పర్పుల్ క్యాబేజీలో ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల శరీర బరువు తగ్గించడానికి ఇది తినడం మంచిది. ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, కె, ఎ, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, ఐరన్, కార్బోహైడ్రేట్, మెగ్నీషియం వంటివి పర్పుల్ క్యాబేజీలో ఉంటాయి. పోషకాలు నిండిన పర్పుల్ క్యాబేజీలో యాంటీఆక్సిడెంట్లు, అవసరమైన విటమిన్లు ఉంటాయి. ఇది రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులను తగ్గిస్తుంది. పర్పుల్ క్యాబేజీలో ఉండే విటమిన్ సి, కె, కాల్షియం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కళ్ళ ఆరోగ్యానికి పర్పుల్ క్యాబేజీ చాలా మంచిది. కంటి చూపు మెరుగుపరచడమే కాకుండా, కంటిశుక్లం రాకుండా కూడా ఇది సహాయపడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

# ప్రభాస్ ఫౌజీ షూట్‌లో జాయిన్ అయిన పాపులర్ డైరెక్టర్ కమ్ యాక్టర్

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ అభిమానుల కోసం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడనే సంగతి తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న 'ఫౌజీ%– ఒకటి. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ కొనసాగుతోంది. కాగా ఈ మూవీ నుంచి అదిరిపోయే క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. ఇందులో టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో నటిస్తుండగా.. రాహుల్ రవీంద్రన్ ఫౌజీ షూటింగ్ సెట్స్‌లో జాయిన్ అయ్యాడు. అయితే ఫౌజీలో రాహుల్ రవీంద్రన్ ఎలాంటి పాత్రలో నటించబోతున్నాడన్నది మాత్రం సస్పెన్స్‌గా మారింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సైనికుడిగా కనిపించ నున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఫౌజీ స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో ఉండనుందని.. ఇందులో ప్రభాస్ బ్రిటీష్‌వారి సైనికుడిగా కనిపించనున్నాడని వార్తలు చక్కర్లు కొడుతుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రభాస్ మరోవైపు మారుతి డైరెక్షన్‌లో రాజాసా బ్ చేస్తున్నాడని తెలిసిందే.





# మాట పోయి మనిషి బతికినా.. పోయినట్టే లెక్క'


టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం తమ్ముడు. ఈ సినిమాకు శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ హీరోయిన్లుగా నటించారు. ఈ మూవీ ద్వారా లయ టాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇస్తోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. బ్యాంగర్ ఫ్రమ్ తమ్ముడు పేరుతో రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ చూస్తే అక్క కోసం తమ్ముడు చేసే పోరాటం నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ట్రైలర్ చివర్లో వచ్చే 'మాట పోయి మనిషి బతికినా.. మనిషి పోయినట్టే లెక్క.. మాట బతికి మనిషి పోతే.. మనిషి బతికున్నట్లే లెక్క' అనే డైలాగ్ ఆడియన్స్‌లో అంచనాలు పెంచుతోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూలై 4న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రంలో సౌరభ్ సచ్‌దేవా, హరి తేజ, శ్రీకాంత్ అయ్యంగార్, టెంపర్ వంశీ, చమ్మక్ చంద్ర కీలక పాత్రల్లో నటించారు.

# అక్కడ 'డా డా'.. ఇక్కడ 'పా పా'

తమిళ, మలయాళ, కన్నడ చిత్రాలకు తెలుగులో మంచి ఆదరణ ఉంది. అందుకే అక్కడ హిట్టయిన చిత్రాలన్నీ తెలుగులోనూ రలీజ్ అవుతుంటాయి. అలా తెలుగులో రిలీజ్ కాబోతున్న తమిళ బ్లాక్ బస్టర్ చిత్రమే డాడా. కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన ఈ చిత్రం తమిళ్‌లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో పాపా పేరుతో రిలీజ్ కాబోతుంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. "పా పా" చిత్రాన్ని జేకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 13న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం ఈ చిత్రం ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు ఎ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఎ. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ – ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ తో పాటు వారి బాబు పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ మూవీగా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోవాలి కోరుకుంటున్నాను' అన్నారు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ –బడ్జెట్ లో చేసిన తమిళ చిత్రాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. "డా డా " సినిమా తమిళంలో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలాగే తెలుగులో "పా పా" పేరుతో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. సాంగ్స్ బాగున్నాయి, ట్రైలర్ ఆకట్టుకుంది. ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి నిర్మాత నీరజ కోట గారికి పేరు, డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా' అన్నారు.



# శారీలో తళుక్కుమన్న సమంత..



## బిజినెస్

### బైక్ కొనలానుకుంటున్న వారికి ఇదే మంచి ఛాన్స్




కవాసకి మోటార్‌సైకిల్స్‌పై భారీ తగ్గింపులను ప్రకటించింది. జూన్ 2025 వరకు, నింజా 500, ్గ900, ఎలిమినేటర్ వంటి బైక్‌లపై రూ.45,000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్ నగరాలు, డీలర్‌షిప్‌లను బట్టి మారవచ్చు. కుర్రకారు స్పోర్ట్స్ బైకులంటే పడిచస్తారు. వాటిని రోడ్లపై రైయ్ రైమ్ మంటూ పరుగులు పెట్టించాలని కలలు కంటూ ఉంటారు. కానీ, ప్రస్తుతం బైక్‌లు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దాంతో చాలా మంది కుర్రాళ్ల బైక్ కల కలగానే ఉండిపోతుంది. అలాంటి వారికోసమే అన్నట్లు.. ఓ స్పోర్ట్స్ బైక్ కంపెనీ భారీ ఆఫర్‌తో ముందుకొచ్చింది. కవాసకి ఇప్పుడు దేశంలోని తన ప్రసిద్ధ బైక్ లైనప్‌పై డిస్కౌంట్లను ప్రకటించింది. నింజా 500, ్గ900, ఎలిమినేటర్, మరిన్నింటిపై రూ. 45,000 విలువైన డిస్కౌంట్లను పొందవచ్చు. అయితే ఈ ఆఫర్ లభ్యత, నగరం, డీలర్‌షిప్‌కు భిన్నంగా ఉండవచ్చు. కవాసకి నింజా 500: జూన్ 2025 లో కవాసకి నింజా 500 పై రూ.45,000 వరకు తగ్గింపు లభిస్తుంది. ఇందులో 451ఎఎ, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది, ఇది 45.4 ప్ట్రజూ, 43.6 చీఎ టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రూ.5.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు లభిస్తుంది. కవాసకి ్గ900: కవాసకి ప్రస్తుతం ్గ900 పై రూ.40,000 వరకు తగ్గింపును అందిస్తోంది. దీని ప్రారంభ ధర రూ.9.52 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ సూపర్‌నేక్డ్ మోటార్‌సైకిల్ 948%ఎఎ, లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్-ఫోర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 125 ప్ట్రజూ, 98.6 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. కవాసకి నింజా 650: కవాసకి నింజా 650 బైక్ 649ఎఎ, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్ తో పనిచేస్తుంది, ఇది 68 ప్ట్రజూ పవర్, 64 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 7.27 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుండి లభిస్తుంది. కవాసకి వెర్సిస్ 650: జూన్'25లో కవాసకి వెర్సిస్ 650 రూ.20,000 వరకు ఆఫర్‌లను అందుకుంటుంది. ఇది 649ఎఎ, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది, ఇది 68 ప్ట్రజూ, 61 చీఎ టార్క్‌ను అందిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.7.93 లక్షలు (ఎక్స్-షోరూమ్). కవాసకి ఎలిమినేటర్: కవాసకి ఎలిమినేటర్ 451ఎఎ, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 5.62 లక్షలు (ఎక్స్-షోరూమ్) బయటకు నెట్టగలదు. కవాసకి ప్రస్తుతం జూన్ 2025లో ఎలిమినేటర్‌పై రూ.20,000 వరకు తగ్గింపును అందిస్తోంది.

### ఎంఎస్ఎంఈలకు మరింత చేయూత

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ ఉత్పత్తులు ఎగుమతి చేయాలంటే అందుకు అయ్యే పూర్తి రిజిస్ట్రేషన్ చార్జీలు భరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ పర్యటలో ఉన్న కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయెల్ ఈ విషయం వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువస్తామన్నారు. ఈ పథకం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం)లో భాగంగా ఉంటుందన్నారు. ఎగుమతుల రంగంలో ఉన్న దేశీయ కంపెనీలు విలువ జోడింపు, తమ బ్రాండ్ల ప్రచారంపై దృష్టి పెట్టాలని గోయెల్ కోరారు. ఈయూతో వాణిజ్య ఒప్పందం: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం యూరోపియన్ యూనియన్ దేశాలతో జరుగుతున్న చర్చలు ఏడాది లేదా ఏడాదిన్నరలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని గోయెల్ తెలిపారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే భారత-ఈయూ వాణిజ్యం ఆటుపోట్లు లేకుండా స్థిరంగా వృద్ధి సాధిస్తుందన్నారు. బ్రిటన్, యూఏఈలతో కుదుర్చుకున్న తరహాలోనే ఇతర దేశాలతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నట్టు వెల్లడించారు. భారత్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు స్విట్జర్లాండ్ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసేందుకూ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.

# రికార్డుల మీద రికార్డ్ సృష్టిస్తోన్న వెండి ధర

బంగారం తర్వాత ఎక్కువగా కొనడానికి ఆసక్తిని చూపించే లోహం వెండి. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ వెండి చాలా సాధారణంగా ఉపయోగించబడేది.. అయితే ఇప్పుడు వెండిని వివిధ రకాలుగా ఉపయోగిస్తున్నారు. వెండి కరెన్సీగా, ఆభరణాల తయారీలో, కొన్ని పారిశ్రామిక ప్రక్రియలలో ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ముడుపరులు వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో వెండి ధరలు చుక్కలను తాకుతూ నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. వెండి ధర కిలో ఇప్పుడు లక్ష దాటింది. అయితే దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరగవచ్చని.. దాదాపు రూ. లక్ష 30 వేలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజుల్లో వెండి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. నిరంతరం రికార్డులను బద్దలు కొడుతున్న వెండి ధరలు.. ఇప్పుడు కొత్త శిఖరాల వైపు కదులుతున్నాయి. ఈ దీపావళి నాటికి వెండి ధర కిలోకు రూ.1.30 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అంచనా పెట్టుబడిదారులకే కాదు, సామాన్యులకు కూడా పెద్ద సంకేతం. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి వరకు వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర రూ. 1 లక్ష 25 వేల నుంచి రూ. 1 లక్ష 30 వేలకు పెరగవచ్చు. దీనికి ప్రపంచ మార్కెట్లో సాంకేతిక పురోగతి అతిపెద్ద కారణమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు %వి%37 స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన కారణం అంతేకాదు అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం పారిశ్రామిక డిమాండ్‌ను పెంచింది. క్లీన్ ఎనర్జీ, 5%+%



టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి పారిశ్రామిక రంగాలలో వెండిని 53-56% వరకు ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా వెండికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. ప్రస్తుతం బంగారం వెండి నిష్పత్తి 91కి దగ్గరగా ఉందని,.. బంగారంతో పోలిస్తే వెండి ఇప్పటికీ పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉందని ఇది చూపిస్తుందని అజయ్ కేడియా అన్నారు. చారిత్రాత్మకంగా ఈ నిష్పత్తి అరుదుగా 90 కంటే ఎక్కువగా ఉంది. అది తగ్గినప్పుడు, వెండి ధరలు పెరుగుతాయి. సిల్వర్ ఇన్స్టిట్యూట్ ఇటీవల నివేదిక ప్రకారం వెండి సరఫరా తగ్గడంతో పాటు రోజు రోజుకీ వెండికి డిమాండ్ పెరుగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. మరోవైపు డిమాండ్ కు తగ్గట్లుగా వెండి సప్లయి లేదు.. ఈ కారణంగా వెండి లోటులో ఉన్న ఐదవ సంవత్సరం ఇది. ఈ లోటు వెండి ధరలను మరింత పెంచింది. వెండిలో పెట్టుబడులను ప్రోత్సహించడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ ముఖ్యమైన పాత్ర పోషించాయి. గతంలో ధన్ తేరస్ లేదా అక్షయ తృతీయ వంటి సందర్భాలలో మాత్రమే వెండిని కొనుగోలు చేసేవారు.. అయితే ఇప్పుడు ప్రజలు వెండిని మంచి పెట్టుబడిగా చూస్తున్నారు. డిజిటల్ వెండి , జుఖీల ద్వారా తక్కువ మొత్తంలో చిన్న పెట్టుబడిదారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా వెండిని మల్టీ-అసెట్ ఫండ్లలో చేర్చడం ప్రారంభించాయి. ఇది వెండి పెట్టుబడి విషయంలో ప్రజాదరణను పెంచింది. ఈ ఏడాది చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి వెండి ధర కిలోకి రూ.1.30 లక్షలకు చేరుకోవచ్చని కేడియా అంటున్నారు. గత 60 రోజుల్లో వెండి 24% రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరా లేకపోవడం, పెట్టుబడిదారులలో ఆసక్తి పెరుగుతున్న కారణంగా.. వెండి ధరల్లో ఈ పెరుగుదల కొనసాగే అవకాశం ఉంది. అదే సమయంలో బంగారం కంటే వెండి రాబడికి మంచి ఎంపికగా పరిగణించబడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే.. వెండి ధరలపై దృష్టి పెట్టండి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే వెండి ధర.. దాని రికార్డ్ ని అదే బీట్ చేసే స్టేజ్ కి చేరుకుంటుందని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇది రికార్డుల తర్వాత రికార్డులను సృష్టించగలదు.

## ధనవంతులను చేసిన స్టాక్స్!



స్టాక్ మార్కెట్లో పెట్టుబడిదారులకు గొప్ప రాబడిని ఇచ్చిన అనేక స్టాక్‌లు ఉన్నాయి. దేశంలోని ప్రముఖ మెటీరియల్ హ్యాండ్లింగ్, మౌలిక సదుపాయాల పరికరాల తయారీదారుల లో ఒకటైన లిమిటెడ్, దలాల్ స్ట్రీట్ పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది. దాని షేర్లు పెరుగుతూనే ఉన్నాయి. రికార్డులను బద్దలు కొట్టాయి. ఇటీవలి కాలంలో భారత స్టాక్ మార్కెట్‌లో అతిపెద్ద సంపద సృష్టికర్తలలో ఒకటిగా ఉద్భవించాయి. రెండేళ్ల క్రితం రూ. 29 ట్రేడింగ్ ధర నుండి ఈ స్టాక్ 1,141% పెరిగి రూ.363.90 స్థాయికి చేరుకుంది. మార్కెట్లో పెట్టుబడి పెట్టేటప్పుడు మీరు మల్టీబ్యాగర్ స్టాక్‌లను కనుగొని వాటి రాబడిని చూడాలి. 2 సంవత్సరాల క్రితం రూ.29 ధర ఇప్పుడు రూ. 382 ధరకు చేరుకున్న మల్టీబ్యాగర్ స్టాక్ గురించి తెలుసుకుందాం. నేడు మల్టీబ్యాగర్ స్మాల్-క్యాప్ స్టాక్‌లు దృష్టి సారించాయి. గత 1 నెలలో కంపెనీ స్టాక్ 82.97% వరకు రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ఇది 3 నెలల్లో 102.70% రాబడిని, 3 సంవత్సరాలలో 1096.06% రాబడిని ఇచ్చింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 2,529.21 కోట్లు. చీజులో ఈ స్టాక్ 2 సంవత్సరాలలో 1100% రాబడిని ఇచ్చింది. ఎవరైనా 2 సంవత్సరాల క్రితం ఈ స్టాక్‌లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు ఆ మొత్తం రూ. 12,41,979 అయ్యేది.




## డబ్ల్యూటీసీ టోర్నీ.. ఇండియాకు దక్కే ప్రైజ్‌మనీ ఎంతంటే?



**ముంబై :** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఇవాళ ప్రారంభం అవుతోంది. దక్షిణాఫ్రియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య లార్డ్స్‌లో టైటిల్ సమరం జరగనున్నది. డబ్ల్యూటీసీ విజేతలకు చెందిన ప్రైజ్‌మనీని గతంలోనే ఐసీసీ ప్రకటించింది. అయితే విజేత, రన్నరప్ జట్లతో పాటు మూడో స్థానంలో నిలిచిన టీమిండియా జట్టుకు ఎంత ప్రైజ్‌మనీ దక్కుతుందో ఇప్పటికే వెల్లడించారు. టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ఇండియా ప్రవేశించలేదు. కానీ ఆ జట్టుకు ప్రైజ్‌మనీలో భాగంగా 12.33 కోట్లు ఇవ్వనున్నారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగే మ్యాచ్‌లో విజేతకు 3.6 మిలియన్ల డాలర్లు ఇవ్వనున్నారు. ఇక రన్నరప్ జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు. రెండేండ్లపాటు 9 జట్ల మధ్య హోరాహోరీగా సాగిన డబ్ల్యూటీసీ సైకిల్‌లో 69.44 శాతంతో అగ్రస్థానం దక్కించుకున్న దక్షిణాఫ్రికా.. 19 టెస్టులాడి 13 విజయాలు, 67.54 శాతంతో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియా.. టైటిల్ కోసం నేటి నుంచి అమీతుమీ తేల్చుకోనున్నాయి. ప్యాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు ప్రయత్నించనున్నది. 2023 జూన్‌లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఇండియాను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ నెగ్గిన విషయం తెలిసిందే. ఇక తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని టెంబ బవుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రయత్నిస్తోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com